www.aksharamtelugudaily.com

సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

అనుబంధ సంచిక

ఆదివారం, 19 నవంబర్ 2023 పేజీలు : 10

## ప్రజాస్వామ్యంలో..

# ఓటు వజ్రాయుధం

- రాష్ట్రంలో ఐదేండ్ల తలరాత మారుస్తుంది...
- ప్రజల ఆశీర్వాదంతో పదేండ్లలో బీఆర్ఎస్ అధికారంలో ఉంది...
- పల్లాను భారీ మెజారిటీతో గెలిపించాలని కేసీఆర్ పిలుపు...
- చేర్యాల ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్...
- పల్లాను గెలిపిస్తే నెల రోజుల్లో చేర్యాలను నియోజకవర్గం చేస్తా...

వివరాలు 2 లో...



ప్రజాస్వామ్యంలో ప్రజల వద్ద ఉండే ఒకే ఒక ఆయుధం ఓటు అని, ఆలోచించి ఓటు వేయాలని సీఎం కేసీఆర్ అన్నారు. జనగామ నియోజకవర్గంలోని చేర్యాలలో ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొని మాట్లాడారు.... ప్రజలను చైతన్యవంతలను చేయాలని, వాస్తవాలను చర్చించి ఓటు వేస్తే నిజమైన ప్రజాస్వామ్యం ఏర్పడుతుందని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ పుట్టిందే తెలంగాణ రాష్ట్ర సాధన కోసమని, ప్రజల హక్కుల కోసమని తెలిపారు. ప్రజల ఆశీర్వాదంతో పదేళ్ల నుండి బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉందని గుర్తు చేశారు. 50 ఏళ్ల కాలంలో కాంగ్రెస్ పార్టీ చేసింది ఏంటి, పదేళ్ల కాలంలో బిఆర్ఎస్ పార్టీ చేసింది ఏంటని చర్చించాలని అన్నారు. గతంలో నేను చేర్యాల, బచ్చన్నపేట వచ్చినప్పుడు చెరువులలో చుక్కనీరు ఉండేది కాదని, నాడు భయంకరమైన పరిస్థితి ఉందని, ప్రస్తుతం పదేళ్ల నుండి చెరువులు అన్ని నిండు కుండలా ఉన్నాయని అన్నారు. ప్రతిపక్షాలు ఓడిపోతామనే భయంతో పిచ్చి కూతలు కూస్తున్నారని అన్నారు.

● బచ్చన్నపేట/అక్షరం న్యూస్



## పోలింగ్ కేంద్రాల్లో కనీస వసతులు ఉండేలా చూడాలి

- ఓటరు సమాచార స్లిప్ ల పంపిణీపై ప్రత్యేక దృష్టి సారించాలి
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అనురాగ్ జయంతి

2 లో



## అప్పా జంక్షన్లో భారీగా నగదు పట్టివేత



2 లో..

శేరిలింగంపల్లి అక్షరం క్రైమ్ ప్రతినిధి: తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు ఈనెల 30న జరుగనున్న నేపథ్యంలో పోలీసులు కట్టు దిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తం గా చెక్‌పోస్టులు పెట్టి విస్తృతంగా తనిఖీలు చేస్తున్నారు. అయినా వాటిని ఏవి ఖాతరు చేయకుండా తాజాగా హైదరాబాద్‌లో భారీగా నగదు స్వాధీనం చేసుకున్నారు.

## నేడే కొత్తగూడెంలో కేటీఆర్ రోడ్ షో



2 లో..

## వాట్సాప్ వార్...!!!



2 లో..

- నిత్యం వాట్సాప్ గ్రూపుల్లో వందలో సందేశాలు...
- చదవలేక చూడలేక తిప్పలు...
- ఎన్నికలకు కోడ్ అమలైన నుండి వందల కొద్ది మెసేజ్ లు...
- ఎగ్జిట్ అయితే మన పార్టీ కాదని ప్రచారం...

# పోలింగ్ కేంద్రాల్లో కనీస వసతులు ఉండేలా చూడాలి

**రాజన్న సిరిసిల్ల బ్యూరో/ (అక్షరం న్యూస్):** సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గాల్లోని 547 పోలింగ్ కేంద్రాల్లో కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు కనీస వసతులు ఉండేలా చూడాలని, ఓటరు సమాచార స్లిప్ లను నిర్దేశిత గడువు లోగా పంపిణీ చేసేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి అన్ని మండలాల తహశీల్దార్లతో పోలింగ్ కేంద్రాల్లో వసతులు, ఓటరు సమాచార స్లిప్ ల పంపిణీ, హెూమ్ ఓటింగ్ కు సంబంధించిన ఏర్పాట్లపై ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గాల పరిధిలో 547 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, ఈ నెల 30 న నిర్వహించే పోలింగ్ ప్రక్రియ సజావుగా జరిగేందుకు వీలుగా ఈ పోలింగ్ కేంద్రాల్లో కనీస వసతులు ఉండేలా చూడాలని తహశీల్దార్లను ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో స్వయంగా తహశీల్దార్ లు పోలింగ్ కేంద్రాలను పరిశీలించాలని అన్నారు. రోజువారీ షెడ్యూల్ ప్రకారం ఓటరు సమాచార స్లిప్ ల పంపిణీ ప్రక్రియ చేపట్టాలని, నిర్దేశిత గడువులోగా పంపిణీ పూర్తి చేయాలని అన్నారు. ఏ ఒక్కరికీ మిస్ అవ్వకుండా ప్రతీ ఒక్కరికీ ఓటరు సమాచార స్లిప్ లు అందేలా ప్రత్యేక పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ నెల 21 నుండి 25 వ తేదీ వరకు 80ఏళ్లు పైబడిన వృద్ధులు, 40 శాతం పైన వైకల్యం ఉండి హెూం ఓటింగ్ కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు కేంద్ర ఎన్నికల సంఘం హెూమ్ ఓటింగ్ సదుపాయాన్ని కల్పించిందన్నారు. నిర్ణీత షెడ్యూల్ ప్రకారం నిర్దేశిత బృందాలు హెూమ్ ఓటింగ్ కోసం దరఖాస్తు చేసుకున్న వారి ఇంటికి వెళ్ళి నిబంధనల మేరకు ఓటు హక్కుకు అవకాశం కల్పించాలని అన్నారు. హెూమ్ ఓటింగ్ సమయంలో ఓటింగ్ కంపార్ట్ మెంట్ సహాయంతో రహస్య ఓటింగ్ కు భంగం వాటిల్లకుండా ఓటు హక్కును వినియోగించుకునేలా చూడాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గౌతమ్ రెడ్డి, ఎస్ డీ సీ గంగయ్య, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి లక్ష్మీరాజం, కలెక్టరేట్ పర్యవేక్షకులు శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# "నేడే కొత్తగూడెంలో కేటీఆర్ రోడ్ షో "

- రోడ్ షోలను విజయవంతం చేయండి ఎంపీ వద్దిరాజు
- తెలంగాణ రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధిలో మంత్రి కే.టీ.రామారావు పాత్ర ప్రశంసనీయం
- కేటీఆర్ కృషి వల్లే తెలంగాణకు 4లక్షల కోట్ల పెట్టుబడులు తరలివచ్చాయి: ఎంపీ రవిచంద్ర

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /కొత్తగూడెం/ నవంబర్ 18/ అక్షరం న్యూస్:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కృషి వల్లే తెలంగాణకు 4లక్షల కోట్ల పెట్టుబడులు తరలివచ్చాయని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పర్యటనకు నేడు అనగా ఆదివారం కొత్తగూడెం కు విచ్చేస్తున్న కేటీఆర్ కు హృదయపూర్వక స్వాగతం పలికారు. భద్రాచలం, ఇల్లందు, కొత్తగూడెం, అశ్వారావుపేట రోడ్డు షోలలో కేటీఆర్ ప్రసంగిస్తారని ఎంపీ రవిచంద్ర తెలిపారు. కేటీఆర్ పాల్గొననున్న రోడ్డుషోలకు పెద్ద సంఖ్యలో నాయకులు ,కార్యకర్తలు ,ప్రజలు హాజరై బీఆర్ఎస్ కు సంపూర్ణ మద్దతుఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేటీఆర్ ముందు చూపు వల్లే ఐటీ ఉత్పత్తులు రూ 57,000కోట్ల నుంచి రూ1,83,000 కోట్లకు పెరిగాయని , తెలంగాణ తలసరి ఆదాయం రూ. 1,24,000 నుంచి రూ. 3,17,000లకు పెరగడంలో కేటీఆర్ కృషి ఉందని , ఆయన ప్రతిభాపాటవాల వల్ల 4లక్షల కోట్ల విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు తెలంగాణకు తరలివచ్చాయని, కొత్తగా 25,000 పరిశ్రమల స్థాపన జరిగిందని వివరించారు. ఐటీ రంగంలో 2014లో 3,24,000 ఉద్యోగులు ఉండగా, ఇప్పుడు 9,10, 000 ఉద్యోగులు పనిచేస్తున్నారని ఎంపీ రవిచంద్ర వివరించారు. ఇల్లందు, కొత్తగూడెం నియోజకవర్గాల ఎన్నికల ఇంఛార్జిగా ఉన్న ఎంపీ రవిచంద్ర కేటీఆర్ పర్యటనను స్వాగతించారు,హృదయపూర్వక స్వాగతం, సుస్వాగతం తెలిపారు. ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 3:30వరకు సాగే ఈ రోడ్డు షోలకు గులాబీ శ్రేణులు, అభిమానులు, శ్రేయోభిలాషులు, అన్ని వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాల్సిందిగా ఎంపీ వద్దిరాజు విజ్ఞప్తి చేశారు.

# ప్రజల గుండెల్లో కోలువైన దేవుడు ముఖ్యమంత్రి కేసీఆర్




- సిఎం కేసీఆర్ పాలనకు అకర్షితులై బీ.ఆర్.ఎస్ లో చేరికలు.
- ఆదరణ చూసి ఓర్వలేక కాంగ్రెస్ అభ్యర్థి సోషల్ మీడియా వెదికగా దుర్మార్గమైనా ప్రచారం.
- రామగుండం శాసనసభ్యులు బీ.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్.

**గోదావరిఖని ప్రతినిధి/ పెద్దపల్లి/ నవంబర్ 18/ అక్షరం న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రజల గుండెల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ కొలువై ఉన్నారని రామగుండం ఎమ్మెల్యే బీ.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్ అన్నారు. శనివారం గోదావరిఖని బీ.ఆర్.ఎస్ కార్యాలయంలో టిడిపి యువత జిల్లా అధ్యక్షుడు మీసాల కృష్ణ నియోజకవర్గం టిడిపి అధ్యక్షుడు పులి మహేష్ తో పాటు నాగార్జున హరీష్ చిరంజీవి శేఖర్ సూరితో పాటు మూడు వందల మంది ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారిని గులాబీ కండువాలు కప్పి ఎమ్మెల్యే పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలందరూ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ పాలన కోరుకుంటున్నారని అన్నారు. రామగుండం నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీకి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సోషల్ మీడియా వేదికగా దుర్మార్గమైనా అసత్య ప్రచారాలు చేస్తున్నరని అన్నారు. సోషల్ మీడియా వేదికగా కాంగ్రెస్ పార్టీ వారు చేస్తున్న అసత్య ప్రచారాలను బీఆర్ఎస్ పార్టీ లీడర్ ఎవరు పట్టించుకోవద్దని మన లక్ష్యం ఈ ప్రాంత అభివృద్ధి అన్నారు. రామగుండం లో బీఆర్ఎస్ పార్టీ గెలుపు లక్ష్యంగా పనిచేయాలని అన్నారు. రామగుండం నియోజకవర్గంలో బీ ఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టేందుకు ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారని ఎన్నికల్లో రామగుండం నియోజకవర్గంలో భారీ మెజార్టీ సాధిస్తామన్నారు. అనంతరం పార్టీలో చేరిన మీసాల కృష్ణ పులి మహేష్ లకు రామగుండం నియోజకవర్గ యువజన అధికార ప్రతినిధులుగా ఎమ్మెల్యే నియమించారు. ఈ కార్యక్రమంలో రామగుండం మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ రాష్ట్ర నాయకురాలు మూల విజయ రెడ్డి డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు కార్పోరేటర్లు ఇంజపురి పులిందర్ కల్వచర్ల కృష్ణ వేణి గంధం విజయ నంధు జనగామ జనగామ సరోజిని బీ.ఆర్.ఎస్ పార్టీ నాయకులు




గోపు అయులయ్య యాదవ్ అడ్డాల రామస్వామి నడిపెల్లి మురళీధర్ రావు తానిపర్తి గోపాలరావు జిమ్మి బాబు కాల్వ శ్రీనివాస్ మెతుకు దేవరాజు ధరని జలపతి చిప్ప రాజేష్ ముద్దసాని సంధ్యా రెడ్డి జిట్టవేన ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం...

(మొదటి పేజీ తరువాయి)

గతంలో కరెంటు కష్టాలతో తీవ్ర ఇబ్బందులు పడ్డామని అన్నారు. ఎన్నికలలో గెలిస్తే రానున్న రోజుల్లో రూ. 2 వేలు ఉన్న వృద్ధాప్య పింఛన్లను రూ. 5 వేళకు పెంచుతామని చెప్పారు. కాంగ్రెస్ రాష్ట్రాలలో ఎక్కడైనా రూ. 2 వేల పింఛన్లు ఇస్తున్నట్లయితే నేను ఇక్కడే ముక్కు నేలకు రాస్తానని సవాల్ విసిరారు. వ్యవసాయన్నీ ఆధునికరించాలని ఐదారు పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. రైతు బీమా పథకం దేశానికే ఆదర్శంగా నిలిచిందని హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 7500 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ధాన్యాన్ని కొనుగోలు చేసి, మద్దతు ధర చెల్లించి, రైతు ఖాతాలో డబ్బులు జమ చేస్తున్నామని అన్నారు. రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని అన్నారు. తను హెలికాప్టర్ లో వెళ్తుంటే రోడ్ల వెంట మొత్తం వరి కుప్పలు కనిపిస్తున్నాయన్నారు. పల్లా రాజేశ్వర్ రెడ్డిని గెలిపిస్తే ఎకరాకు రైతు బంధు పథకంలో భాగంగా రూ. 1 6 వేలు చెల్లిస్తామని, రైతుల వ్యవసాయనికి 24 గంటల కరెంట్ ను కొనసాగిస్తానని తెలిపారు. ధరణి తో రైతు వ్యవసాయ భూములు భద్రంగా ఉంటున్నాయని అన్నారు. ధరణిని తీసేస్తా అనే కాంగ్రెస్ పార్టీకి ప్రజలే తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం రైతు పక్షపాతిగా పనిచేస్తుందని తెలిపారు.

### గతంలో బచ్చన్నపేట చౌరస్తాలో నేను ఏడ్చినా... సీఎం కేసీఆర్

కాంగ్రెస్ హాయాంలో చెరువుల్లో నీళ్లు కనబడకపోయేది. చాలా భయంకరమైన పరిస్థితి ఉండేది... బచ్చన్నపేట మండల కేంద్రం నుంచి పోతున్నాం... కారు ఆపి మాట్లాడుతున్నాను...మొత్తం ముసులోళ్లు ఉన్నారు. అక్కడున్న వారిని యువకులు లేరా ఇక్కడ అని అడిగాను. 9 ఏండ్ల నుంచి కరువు... బతుకపోయారు అని చెప్పారు.. మూడు నాలుగు కిలోమీటర్ల నుంచి మంచినీళు ఎడ్ల బండి మీద తెచ్చుకుంటున్నాం. ఏడేండ్ల నుంచి చెరువు ఎండిపోయింది. చుక్క నీరు లేదు. బతుకలేని పరిస్థితి ఉందని చెప్తే ఏడ్చినా.... నాకే దుఃఖం వచ్చింది. ఇదేం గోస తెలంగాణకు. కృష్ణా, గోదావరి జీవనదుల మధ్య ఉండి ఇంత అన్యాయానికి గురైతే ఏ జాతి అయినా ఊరుకుంటదా.? అని బచ్చన్నపేట చౌరస్తాలో ఏడ్చిన. తెలంగాణ వచ్చిన తర్వాత 10 ఏండ్ల నుంచి బచ్చన్నపేట చెరువు నిండుగానే ఉంటుందని కేసీఆర్ తెలిపారు.

## అప్పా జంక్షన్లో భారీగా నగదు పట్టివేత

(మొదటి పేజీ తరువాయి)



శనివారం అప్పా జంక్షన్ వద్ద నిర్వహించిన తనిఖీల్లో భారీగా నగదు పట్టుబడింది. దాదాపు ఆరు కార్లలో తరలిస్తున్న రూ. 6. 5 కోట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ డబ్బంతా ఓ కాంగ్రెస్ ముఖ్య నేతదిగా పోలీసులు అనుమానిస్తున్నారు. ఎన్నికల్లో ఖర్చు చేసేందుకే తరలిస్తున్నారని భావిస్తున్నారు. కేసు నమోదు చేసి కార్లనూ సీజ్ చేశారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. గత నెల అక్టోబర్ 9వ తేదీ నుంచి ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన విషయం తెలిసిన ఇంకా నగదు విచ్చలవిడిగా తరలించడం శోచనీయంగా మారింది, ఈ విషయంలో పోలీసులు కఠినంగా వ్యవహరిస్తామన్నారు.

## వాట్సాప్ వార్...!!!

**మహబూబాబాద్/కేసముద్రం/నవంబర్ 18/అక్షరం న్యూస్:** ఎన్నికలవేళ సాంకేతిక పరిజ్ఞానం మితిమీరి పోతుంది.ప్రధాన పార్టీలు వాట్సాప్ లో ప్రత్యేక గ్రూపులను ఏర్పాటు చేసి వాటి ద్వారా చేస్తున్న ప్రచారం అందరిని ఇబ్బంది పెడుతుంది.పార్టీల నాయకుల వాట్సాప్ వార్ బెజారెత్తేస్తుంది.తెల్లవారు జాము నుంచే వాట్సాప్ గ్రూపుల సందేశాల శబ్దాలు ప్రారంభమై ఓటర్లను మేల్కొలుపుతున్నాయి.అయితే ప్రచారాల్లో ఎక్కడైనా చిన్న పొరపాటు జరిగిన ప్రత్యర్థి పార్టీలు వాటిని తెగ వైరల్ చేస్తున్నాయి.ఫలానా ఊరిలో వందల మంది తమ పార్టీలో చేరారని డప్పు కొట్టుతున్నాయి.వాటిలో నిజమెంత కల్పితం ఎంత అనేది ఓటర్లకు అంతుచిక్కడం లేదు.ఒకరోజు ఒక పార్టీలో చేరే నాయకుడు మరుసటి రోజు మరో పార్టీలో చేరితే వారిపై వచ్చే కామెంట్స్ చదవలేక పోతున్నారు. ఎగ్జిట్ కాలేక చదవలేక ప్రధాన పార్టీ వాట్సాప్ గ్రూపులో ఉన్న సభ్యులు పోస్టులను చూడలేక చదవలేక సతమతమవుతున్నారు.పొరపాటున గ్రూపు నుంచి ఎగ్జిట్ అయితే పార్టీ మనిషి కాదనే తప్పుడు సమాచారం వెళ్తుందనే భావనతో గమ్మున ఉంటున్నారు.ఒక సమావేశానికి సంబంధించి వందల ఫోటోలు వీడియోలు గ్రూపులలో వస్తుండటంతో మొబైల్ డాటా త్వరగా అయిపోతుందని ఓటర్లు వాపోతున్నారు.అర్ధరాత్రి దాటే వరకు సెల్ ఫోన్లలో గ్రూపుల సందేశాల శబ్దాలు ఆగడం లేదంటే సామాజిక మాధ్యమాలలో ప్రచారం ఎంతగా కోడైకూస్తుందో అర్థం చేసుకోవచ్చు.ఇదిలా ఉంటే తమ గ్రూపుల్లో ఎక్కువమంది ఉన్నారని చెప్పుకోవడానికి కొందరు తమ వద్ద ఉన్న అన్ని నెంబర్లను వాట్సాప్ గ్రూపులో కలుపుతున్నారు.దీనివల్ల అవసరమున్న లేకున్నా గ్రూపులో సందేశాలు వస్తున్నాయి.ఫోన్లో వాట్సాప్ ఓపెన్ చేయాలంటే జంకే పరిస్థితి ఓటర్లకు ఎదురవుతుంది.ఒకప్పుడు కోడి కూతతో నిద్రలేచేవారు.సెల్ ఫోన్లు వచ్చాక వాటి అలారంతో నిద్రలేస్తున్నారు.ఇప్పుడు ఎన్నికల పుణ్యమా అని వాట్సాప్ సందేశాల శబ్దాలతో నిద్ర లేవడం ఓటర్లను నిద్రలేమికి గురి చేస్తుందనే టాక్ గట్టిగానే వినిపిస్తుంది.

## పోతుగల్‌లో కాంగ్రెస్ వినూత్న ప్రచారం



**రాజన్న సిరిసిల్ల/ముస్తా బాద్/నవంబర్-18(అక్షరం న్యూస్):** ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ట్రెండ్ మారింది. వినూత్న తరహాల్లో అభ్యర్థులు, రాజకీయ పార్టీలు ప్రచా రం చేస్తున్నాయి.ఈ నేపథ్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తా బాద్ మండలం పోతుగల్ గ్రామంలో సీఎం కేసీఆర్ ఇస్తున్న హామీలు, వాటి వైఫల్యాలను ఎత్తి చూపుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒరుగంటి తిరుపతి, పెద్ది గారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రజలను ఆలోచింపజేసే విధంగా స్లోగన్స్ ఇచ్చారు.బ్యాండ్ పై డాన్స్ లు చేశారు. సీఎం కేసీఆర్ హామీలు ఇచ్చి నెరవేర్చకపోవడం, వాటిని ప్రజలు ఎత్తిచూపడం దీనిలో కనిపిస్తోంది. సీఎం కేసీఆర్ ఇస్తున్న తప్పుడు హామీలను తెలియజేసేలా కాంగ్రెస్ పార్టీ వినూత్న రీతిలోమార్పు కావాలి–కాంగ్రెస్ రావాలని,కాంగ్రెసు వస్తుంది –రైతులకు మేలు జరుగుతుంది అని,కారు కారు బెకారు,కాంగ్రెస్ సర్కారు వస్తుంది అని ట్రోల్ చేశారు, కాంగ్రెస్ వస్తుంది,నిరుద్యోగులకు రెండు లక్షల ఉద్యోగులు వస్తున్నాయి అని ట్రోల్ చేసి డాన్స్ చేశారు వీరు రూపొందించిన ఈ వీడియోలు అందరినీ ఆకర్షిస్తున్నాయి. బ్యాండ్ మేళం చప్పుడు తో టీ ఆర్ ఎస్ సర్కారు పోవాలి,పేదోళ్లకు ఇల్లు రావాలి.అని,నిరుద్యోగులకు ఉద్యోగాలు రావాలి అని,కారు కారు బెకారు వస్తుంది కాంగ్రెస్ సర్కారు అంటూ ట్రోల్ చేస్తూ వినూత్న ప్రచారం చేశారు. కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు

## సిరిసిల్ల అభివృద్ధి ప్రదాత కేటీఆర్..

**- బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తోట ఆగయ్య**



**రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలం నంబర్18 (అక్షరం న్యూస్):** గర్జనపల్లి గ్రామంలో రాజన్న సిరిసిల్ల జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తోట ఆగయ్య పర్యటించారు. ప్రజలతో మమేకమైతు ప్రజలతో బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని కోరారు. సిరిసిల్ల అభివృద్ధి ప్రదాత కేటీఆర్ ని భారీ మెజారిటీతో గెలిపించే బాధ్యత ప్రతి ఒక్కరిది అని కోరారు. వారి వెంట జెడ్పి కోఆప్షన్ ఎండి .చాంద్ పాషా ,వీర్నపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్ , గుజ్జుల రాజి రెడ్డి బీఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ సామల్ల దేవరాజ్, గ్రామ సర్పంచ్ ,ఉప్ప సర్పంచ్ ఎంపిటిసి భూల సంతోష్,జడ్పీటీసీ కళావతి సురేష్, ప్రజా ప్రతినిధులు , గ్రామ శాఖ గ్రామ శాఖ అధ్యక్షులు, చిరంజీవి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భారీ ర్యాలీ ..



**రాజన్న సిరిసిల్ల జిల్లా /వీర్నపల్లి మండల/ కేంద్రంలో(అక్షరం న్యూస్):** గ్రామ శాఖ అధ్యక్షుడు నాగరాజు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ ని శనివారం నిర్వహించారు. మహిళలు యువకులు ఆటపాటలతో డ్యాన్సులను ప్రద ర్శించారు. ఈ ర్యాలీకి ముఖ్యఅతిథిగా టెస్ట్ క్లబ్ చైర్మన్ కొండూరు రవీంద ర్రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్షేమ పథ కాలు అందిస్తున్న మంత్రి కేటీఆర్ కు కారు గుర్తుకు ఓటు వేసి గెలిపిం చండిని అన్నారు. ఎంపీపీ భుల సంతోష్ నాయక్, జెడ్పిటిసి కళావతి సురేష్, మండల అధ్యక్షుడు రాజిరెడ్డి జడ్పీ కోఆప్షన్ సభ్యుడు చాంద్ పాషా సర్పంచి దినకర్, ఉప సర్పంచ్ రవి, సెస్ డైరెక్టర్ మాడుగుల మల్లేశం, మహిళా అధ్యక్షురాలు కల, మండల కో వర్షం సభ్యుడు ఉస్మాన్, యూత్ ప్రెసిడెంట్ సామల దేవరాజు, మాజీ మండల అధ్యక్షుడు శ్రీరాం నాయక్ ,కరుణాకర్, దేవేందర్, వార్డ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పాలనలో గడప గడపకు సంక్షేమం




**రాజన్న సిరిసిల్ల/ముస్తా బాద్/నవంబర్-18(అక్షరం న్యూస్):** బీఆర్ఎస్ పాలన గడప గడపకు సంక్షేమం అందిందని, కారు గుర్తుకు ఓటువేసి గెలిపించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తా బాద్ మండల టీ ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎద్దండి నర్సింహా రెడ్డి అన్నారు.శనివారం మండల కేంద్రం ములో బీ ఆర్ ఎస్ శ్రేణులు ప్రచారం లో భాగంగా స్థానిక రాజీవ్ చౌక్ వద్ద ప్రచార వాహనం తో థేఖ్ లేంగే పాటకు స్టెప్పులు వేసారు. అనంతరం వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలన గడప గడపకు సంక్షేమం అందిందని, కారు గుర్తుకు ఓటువేసి గెలిపించాలని ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో ప్రజలంతా కేసీఆర్ కు బాసటగా నిలిచారని రాబోయే ఎన్నికల్లోనూ మరోసారి అండగా ఉంటారని ఆశాభావం వ్యక్తం చేశారు ప్రభుత్వం మంచి పథకాలు అమలు చేస్తుంటే ప్రోత్సహిం చాల్సింది పోయి తమ స్వలాభం కోసం లేని పోని పసలేని విమర్శలు చేయడమే లక్ష్యంగా ప్రతిపక్ష పార్టీలు వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. ప్రతి గడప లోపల కల్యాణ లక్ష్మీ,ఆసరా పెన్షన్లు, ముఖ్యమంత్రి సహాయ నిధి రైతు బంధు లాంటివి అభివృద్ధి ఉంటే ప్రతి గడప బయట సీసీ రోడ్లు, మరుగు నీటి కాలువలు సెంట్రల్ లైటింగ్ ఏర్పటు అయినవి అన్నారు. ఏ దిక్కున యినా కేసీఆర్ అభి వృద్ధి సంక్షేమం కనిపిస్తుంది అన్నారు.ప్రజల గుండెల్లో స్థిర స్తాయిగా నిలచిన నాయకుడు కేసీఆర్ అని, అన్నారు.నియోజకవర్గ అభ్యర్థి కేటీఆర్ ను గెలి పించాలని కోరారు.ఈ ప్రచారంలో కొండ శ్రీనివాస్,ముస్తాబాద్ పట్టణ అధ్యక్షుడు ఎద్దండి నరసింహ రెడ్డి,రసమడుగు సంతోష్ రావు,మెంగని మనోహర్, శీలం స్వామి,ఎం డి నవాజ్.కంచం నర్సింలు.బీ ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# నియంతృత్వ పరిపాలనకు చరమ గీతం పడాలి

**- సీపీఐ మర్రి వెంకట స్వామి**



**రాజన్న సిరిసిల్ల/ముస్తా బాద్/నవంబర్-18(అక్షరం న్యూస్):** సకల జనుల ఉద్యోగులు రైతులు విద్యార్థులు కులాలకు మతాలకు అతీతంగా సాధించుకున్న తెలంగాణను 10 సంవత్సరాలు పరిపాలన కొనసాగించి ప్రజలను మాటలతో మభ్యపెట్టి ప్రాథమిక హక్కులను కూడా చెప్పనియకుండా కేసులు పెట్టుకుంటూ రాష్ట్రంలో కెసిఆర్ నియంతృత్వ పరిపాలన కొనసాగిస్తున్నాడని కరీంనగర్ ఉమ్మడి జిల్లా సీపీఐ ఎన్నికల కన్వీనర్ మర్రి వెంకటస్వామి అన్నారు శనివారం రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు తెలంగాణ వచ్చింది నీళ్లు, నిధులు, నియామకాలు కోసమని అవి ఏవి కూడా చేయలేదన్నారు టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీలో చేస్తూ కేటీఆర్ అనుచర గణం లక్షల రూపాయలకు అమ్ముకొనినిరుద్యోగులజీవితాలతో డుకున్నారన్నారు రాష్ట్రంలో ప్రజలు మార్పు కోరుకున్నారని కెసిఆర్ ను గద్దె దించాలని భావిస్తున్నారని వారికి మద్దతుగా సిరిసిల్ల నియోజకవర్గం అభ్యర్థిగా పోటీ చేస్తున్న కేకే మహేందర్ రెడ్డి కి మద్దతుగా నిలిచి వారిని గెల్పించాలని కోరారు.కేసీఆర్ ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తూ నిరంకుశ పరిపాలన కొనసాగిస్తున్నారని కేటీఆర్ అహంకారపూరిత మాటలు మాట్లాడుతూ డబ్బులు పంచుతున్నారన్నారు. డబ్బులు ఎవరు ఇచ్చిన తీసుకొని చేతి గుర్తుకు ఓటెయ్యాలని ప్రజలందరూ ఆలోచించాలని కోరారు.ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు జగిత్యాల సిపిఐ జిల్లా కార్యదర్శి వెన్న సురేష్, పెద్దపల్లి సీపీఐ జిల్లా కార్యదర్శి తాంద్ర సదానందం,జిల్లా నాయకులు అనమేని భూదయ్య, మిద్దె నర్సయ్య బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తే 91 లక్షల తెల్ల రేషన్ కార్డులు రద్దు...

**- డాక్టర్ లోకేష్ యాదవ్**



**ఖమ్మం/ తల్లాడ నవంబర్ 18 (అక్షరంన్యూస్):** తల్లాడ లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ లోకేష్ యాదవ్ మాట్లాడుతూ... మళ్లీ అధికారంలోకి బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తే 91 లక్షల రేషన్ కార్డులు కెసిఆర్ రద్దు చేస్తాడన్నారు కెసిఆర్ భారతదేశంలోనే తెలంగాణ రాష్ట్రం తలసరి ఆదాయం లో నెంబర్ వన్ అన్నాడు. తెలంగాణ రాష్ట్రంలో ఒక వ్యక్తి తలసరి ఆదాయం 3, 25,000 లని కేసీఆర్ ప్రకటించాడు. బిపిఎల్ కి ఎగువన ఉన్న రేషన్ కార్డులు మొత్తం కెసిఆర్ రద్దు చేయడం జరుగుతుంది. అందువలన బీ ఆర్ఎస్ ని ఓడించాలని కోరారు. టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచార కమిటీ మరియు స్ట్రాటజీ కమిటీ మెంబర్ డాక్టర్ లోకేష్ యాదవ్ అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు హామీలను కచ్చితంగా వంద రోజులలోనే నెరవేరుస్తుందని, గృహిణిలకు గ్యాస్ సిలిండర్ 500 రూపాయలకు కాంగ్రెస్ గవర్నమెంట్ ఇస్తుందని తెలియజేశారు. సత్తుపల్లి నియోజకవర్గంలో మట్టా రాగమయి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కటికి కిరణ్ కుమార్, రాయల రాము, గుర్రం శ్రీనివాసరావు, తాళ్ల వెంకటేశ్వర్లు, ఎక్కిరాల చిన్నకృష్ణ, గోపయ్య, కృష్ణ, వాగదాని రామకృష్ణ, నరసింహారెడ్డి, షేక్ యాకూబ్ పాషా, రాగం రమణ, రాజా, అన్నే బాయ్, షేక్ జమాల్ పాల్గొన్నారు.

# దొరల పెత్తనం ఎక్కువైంది

- లగిశెట్టి శ్రీనివాస్ కి సంపూర్ణ మద్దతు
- మేర్గు లక్ష్మణ్

**రాజన్న సిరిసిల్ల/ టౌన్/ నవంబర్ -18(అక్షరం న్యూస్):** సిరిసిల్ల వాస్తవ్యుడైన నేను భారత రాష్ట్ర సమితి పార్టీకి, ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నానని తెలంగాణా ఉద్యమకారుడు మేర్గు లక్ష్మణ్ ప్రకటించారు. తెలంగాణ రాష్ట్ర విముక్తికై 1969లో ఉద్యమంలో పాల్గొని జైలు పాలయ్యానని, మలిదశ ఉద్యమంలో 2001లో పార్టీలో చేరి స్వరాష్ట్ర సాధనకై పోరాడిన మూడున్నర కోట్ల మంది సహాయంతో విజయం సాధించామని అన్నారు. మేము సర్వస్వం పోగొట్టుకొని కొట్లాడితే మీ కుటుంబం మాత్రం బంగారు కుటుంబం అయ్యిందని స్వరాష్ట్ర ఆశయాలు నెరవేర్చిన రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని అన్నారు. ఉద్యమకారులను అణగదొక్కి వెలమ దొరలను అందలం ఎక్కించారని అన్నారు. మీ రాక్షస పాలనలో నిత్యం రైతులు, విద్యార్థులు, నిరుద్యోగులు, సర్పంచులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని న్నారు. నాలాంటి పునాదిరాళ్లను, ఉద్యమకారులకు ఎలాంటి సహాయంచేయక ెలంగాణ ఉద్యమ ద్రోహులైన వారిని చేరదీసి తెలంగాణ ప్రజల భవిష్యత్తును సర్వనాశనం చేశారని అన్నారు. మీ అవినీతి



దాహానికి ప్రపంచంలో ఉన్న మొత్తం ధనమైన సరిపోదని అన్నారు. మీరు తక్షణమే పార్టీ రద్దు చేసుకొని ఎన్నికల నుండి తప్పుకుంటే కొంతలో కొంతైనా తెలంగాణ తల్లి శాంతిస్తుందని అన్నారు. స్వతంత్ర అభ్యర్థి లగిశెట్టి శ్రీనివాస్ కి తన మద్దతు తెలుపుతున్నట్లు ప్రకటించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో స్థానికుడు పద్మశాలి ముద్దుబిడ్డ లగిశెట్టి శ్రీనివాసు బ్యాట్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు.

# గంగారంలో బిఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్..

- బిఎస్పీ పార్టీలో చేరిన వార్డు సభ్యులు

**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా నవంబర్ 18 అక్షరం న్యూస్:** మండలంలోని గంగారం గ్రామపంచాయతీలో గల వార్డు సభ్యులు శుక్రవారం రోజున పెద్దపల్లి బిఎస్పి పార్టీ అభ్యర్థి దాసరి ఉష సమక్షంలో బీఎస్పీ కండువా కప్పి పార్టీ లో చేరడం జరిగింది . చేరిన వారికి దాసరి ఉష పార్టీ కండువా కప్పి సాధనంగా ఆహ్వానించి శుభాకాంక్షలు తెలియజేశారు. బీఎస్పీ పార్టీలో చేరిన వారిలో నాల్గవ వార్డు సభ్యురాలు దామ శారద రవి, ఆరవ వార్డు సభ్యురాలు దామ లావణ్య రమేష్, ఎనిమిదో వార్డు సభ్యురాలు ముస్కుసౌజన్య లు ఉన్నారు వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వంలో గత పది సంవత్సరాల నుంచి ముఖ్య కార్యకర్తలుగా పనిచేస్తున్నామని. మాకు సముచిత స్థానం గౌరవం లేకపోవడం మూలంగా పార్టీ మారవలసి వచ్చిందని. బిఆర్ఎస్ పెద్దపల్లి అభ్యర్థి దాసరి మనోహర్ రెడ్డి వార్డు సభ్యులను పట్టించుకోవడం లేదని కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ప్రజాప్రతినిధులు సరిగా లేకపోవడంతోనే పార్టీ మారవలసి వచ్చిందని రాబోయే రోజులలో కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని వార్డు సభ్యులు ఎవరి దారి వారే చూసుకోవలసిన పరిస్థితి వచ్చిందని. బిఎస్పి పార్టీ వైపు చూస్తున్నారని పార్టీ తలుపులు వారికి తెరిచే ఉన్నాయని పార్టీలో చేరి దాసరి ఉష ను గెలిపించుకోవాలని చెప్పడం జరిగింది. పెద్దపల్లి నియోజకవర్గంలో అతి



తక్కువ ఓట్లు ఉన్నటువంటి రెడ్డి, రావు లను గెలిపిస్తున్నామని బిసి నాయకురాలు ప్రజలంతా మా వెంటే ఉన్నారని ఒక ధైర్యంతో పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో పోటీ చేస్తుందని బీసీలంతా ఏకమై దాసరి ఉషను ఏనుగు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని కోరడం జరిగింది. బీసీ నాయకురాలు గెలిస్తేనే బీసీలకు న్యాయం జరుగుతుందని ఆ పార్టీలో చేరామని చెప్పడం జరిగింది.

# కార్మికుల హక్కుల పక్షపాతి యర్రా శ్రీకాంత్‌కి ఓటేసి గెలిపించండి..

- సి.ఐ.టి.యు ఆలిండియా ఉపాధ్యక్షుడు యం.సాయిబాబా పిలుపు...
- ఒక అవకాశం ఇవ్వండి,కార్మికుల సమస్యలపై అసెంబ్లీలో పోరాడుతా.
- సీపీఎం అభ్యర్థి యర్రా.శ్రీకాంత్.
- నిత్యం కార్మికుల సమస్యపై పోరాడే సీపీఎం నీ గెలిపించండి.
- సీపీఎం జిల్లా కార్యదర్శి నున్న. నాగేశ్వరరావు
- యర్రా.శ్రీకాంత్ విజయనీ కాంక్షిస్తూ ఖమ్మం త్రి టౌన్ లో సీపీఎం సభ..

**ఖమ్మం/ తల్లాడ నవంబర్ 18 (అక్షరంన్యూస్):** కార్మికుల హక్కుల పక్షపాతి యర్రా.శ్రీకాంత్ కి ఓటేసి గెలిపించాలని సి.ఐ.టి.యు ఆలిండియా ఉపాధ్యక్షుడు యం.సాయిబాబా పిలుపునిచ్చారు. ఒక అవకాశం ఇవ్వండి,కార్మికుల సమస్యలపై అసెంబ్లీలో పోరాడుతా అన్ని సీపీఎం అభ్యర్థి యర్రా.శ్రీకాంత్ తెలిపారు.నిత్యం కార్మికుల సమస్యపై పోరాడే సీపీఎం నీ గెలిపించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్న.నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. సీపీఎం అభ్యర్థి యర్రా.శ్రీకాంత్ విజయనీ కాంక్షిస్తూ స్థానిక ఖమ్మం త్రి టౌన్ లో సాయి కోల్డ్ స్టోరేజ్ లో సీపీఎం త్రి టౌన్ కమిటీ అధ్వర్యంలో సీపీఎం త్రి టౌన్ కార్యదర్శి భూక్యా.శ్రీను అధ్యక్షతన సభ నిర్వహించడం జరిగింది.ఈ సభకుసి.ఐ.టి.యు ఆలిండియా ఉపాధ్యక్షుడు యం.సాయిబాబా ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఖమ్మంలో రెండు కార్పొరేట్ శక్తులు ఎన్నికలలో డబ్బుతో గెలవాలని చూస్తున్నారని,వారు ఎప్పుడైన కార్మికుల,ప్రజా సమస్యలపై పోరాడేరా అన్ని ప్రజలు ఆలోచించి నిత్యం ప్రజల కోసం కార్మికుల, ప్రజల కోసం పనిచేస్తున్న సీపీఎం పార్టీకి, యర్రా.శ్రీకాంత్ కి



ఓట్లు వేసి గెలిపించాలని ఆయన కోరారు. సీపీఎం అభ్యర్థి యర్రా.శ్రీకాంత్ మాట్లాడుతు నేను సామాన్యుడిని అన్ని గత 35 సంవత్సరాలుగా కార్మిక ఉద్యమంలో వారి సమస్యలపై పోరాడుతూ,ఎప్పుడు ఎవరికి ఏ సమస్య వచ్చినా నేను మీకు అందుబాటులో ఉంటానని తెలియజేశారు.గత నలభై ఐదు సంవత్సరాల నుంచి సిపిఎం పార్టీలో ఉంటూనే అనేక పోరాటాలు ప్రజల సమస్యల కోసం కృషి చేశానని, అనేక నిర్బంధాలు,కేసులను సైతం ఎదుర్కొని పనిచేస్తున్నానని ఆయన తెలిపారు. అందుకనే ఈ ఎన్నికల్లో సిపిఎం పార్టీ అభ్యర్థిగా నేను పోటీ చేస్తున్నానని,నన్ను గెలిపిస్తే అసెంబ్లీ వేదికగా కార్మికుల,ప్రజా సమస్యలపై అసెంబ్లీలో పోరాడుతానని,కావున మీరందరూ నాకు ఓట్లు వేసి గెలిపించలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై. విక్రమ్, సీపీఎం జిల్లా నాయకులు యర్రా.శ్రీనివాసరావు,బండారు.రమేష్, తుడుం. ప్రవీణ్, త్రి టౌన్ నాయకులు వాజినేపల్లి. శ్రీనివాసరావు, బండారు.యాకయ్య,35 వా డివిజన్ కార్పొరేటర్ వేల్లంపల్లి.వెంకట్రావు, బండారు. వీరబాబు ,పత్తిపాక.నాగ సులోచన, మహమ్మద్ ఖాసిం, శీలం.వీరబాబు, షేక్.మస్తాన్, బి.చౌదరి, అలివేలు,భూక్య.సుభద్ర, రంగు.హనుమంతచారి, సోమవపూ సుధీర్,సారంగి.పాపారావు, చీకటిమల. శ్రీను, గబ్బెటి.పుల్లయ్య ,వేల్పుల.నాగేశ్వరావు, కందుల.శ్రీధర్, పాశం.సత్యనారాయణ, నాయిని నరసింహారావు, హెచ్.పీరయ్య, మేకల.మల్లికార్జున్, పాశం.సైదమ్మ, షేక్.అమీనా, బండారు.సునీత, నల్లమాస.వీరస్వామి, అక్కెనపల్లి.లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి ఎస్.జీ.ఎఫ్ క్రికెట్ పోటీల ఎంపిక



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) నవంబర్ 18 అక్షరం న్యూస్:** పెద్దపల్లి జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్.జీ.ఎఫ్) క్రికెట్ పోటీల క్రీడాకారుల సెలక్షన్ శనివారం సెంటినరీ కాలనీ జేఎన్టీయూ కళాశాల గ్రౌండ్ లో నిర్వహించారు. అండర్-14,అండర్-17 విద్యార్థులను సెలక్షన్ చేసినట్లు పెద్దపల్లి జిల్లా ఎస్.జీ.ఎఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కొమురోజు శ్రీనివాస్ తెలిపారు. ఈ ఎంపికలో జిల్లా నుండి 300 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈ సెలక్షన్ పోటీలు పెద్దపెల్లి జిల్లా డివైఎస్ఓ ఏ.సురేష్, జె.ఎన్.టి.యు కళాశాల పీ.డీ పింగిలి.కృష్ణారెడ్డి, ఎస్ జి ఎఫ్ కార్యదర్శి వేల్పుల సురేందర్ సమక్షంలో జరిగాయి. సెంటినరీ కాలనీ జేఎన్టీయూ కళాశాల గ్రౌండ్ లో ఈనెల 24న అండర్-17, 27న అండర్-14 జిల్లాస్థాయి క్రికెట్ పోటీలు నిర్వహిస్తామని వారు తెలిపారు.

## నేడు జరిగే భారీ బహిరంగ సభలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయండి

- టీబీజీకేఎస్ నాయకులు గౌతమ్ శంకరయ్య



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) నవంబర్ 18 అక్షర న్యూస్:**రామగిరి మండలం సేంటినరీ కాలనీలోని వాణి సెకండరీ పాఠశాల మైదానంలో నేడు ఆదివారం టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పాల్గొనే భారీ బహిరంగ సభలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని టీబీజీకేఎస్ ఆర్జీ 3 ఉపాధ్యక్షులు గౌతమ్ శంకరయ్య తెలిపారు. శనివారం సభను విజయవంతం చేయాలని పిట్ సెక్రటరీ వేముల రవిశంకర్ ఆధ్వర్యంలో ఓసిపి టు ఆవరణంలో కార్మికులతో కలిసి మాట్లాడడం జరిగింది.. కవితక్క ఆధ్వర్యంలో కార్మికులకుసాధించుకున్న హక్కుల గురించి వివరించడం జరిగింది..కార్మికుల వారసులకు ఉద్యోగాలు కల్పించింది తెలంగాణ ప్రభుత్వం. సింగరేణియులకు అండగా ఉన్న ముఖ్యమంత్రి కేసీఆర్ ని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో దేవ శ్రీనివాస్, రహిముద్దిన్,సబ్బని తిరుపతి, చిప్ప సురేష్,దావు రాజిరెడ్డి, కే .వెంకటేశం, గణేశ,లింగం గట్టయ్య, సాదిక్, కొండ పర్తి తిరుపతి,వేగొలపు రవి,శేషు కుమార్, ఇమ్మాముద్దిన్, గుర్రం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు..

## కాల్వ శ్రీరాంపూర్ లో బిఆర్ఎస్ పార్టీకి ఎదురు దెబ్బ

- కాంగ్రెస్ పార్టీలో చేరిన బ్యాండ్ అసోసియేషన్



**కాల్వ శ్రీరాంపూర్,పెద్దపల్లి జిల్లా నవంబర్ 18 అక్షరం న్యూస్:** మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ ఆధ్వర్యంలో పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చింతకుంట విజయ రమణారావు సమక్షంలో కాంగ్రెస్ లో భారీ చేరికలు జరిగాయి. కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రానికి చెందిన బ్యాండ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఇనుగాల రాజయ్య, ఇనుగాల నరేష్, ఇనుగాల రాజన్న, నర్ర సదానందం, తూడ్ల మధునయ్య, పాల ఐలయ్య, పాల సాయిలు, సిరికొండ తిరుపతి, గాజుల అన్వేష్, మారేపల్లి అంజి, అందె బన్నీ తూండ్ల మొగిలి వీరికి సుల్తానాబాద్ మండలంలోని ఐతు రాజ్ పల్లి గ్రామంలో చింతకుంట విజయ రమణారావు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు ఓట్లు వేసి మోసపోయింది చాలు

**- ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి ఉష**



**పెద్దపల్లి టౌన్ నవంబర్ 18 అక్షర న్యూస్:** పెద్దపల్లి పట్టణం 31,32 వార్డ్ లో లిబీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి ఉష గడప గడపకు ప్రచారం నిర్వహించి ఇంటింటికి బీఎస్పీ మ్యానిఫెస్టో లోని సంక్షేమ పథకాలను వివరించారు అనంతరం దాసరి ఉష ఇన్నేళ్లు అగ్రవర్ణ పాలనైన బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజెపిలకు ఓట్లు వేసి మోసపోయింది చాలు, ఇప్పుడు మన ఇంటి పార్టీ అయినా బీఎస్పి, మన నాయకులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సార్ గారి త్యాగం చేసి వచ్చారు కనుక తప్పకుండా ఏనుగు గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు అనంతరం పట్టణానికి చెందిన పలువురు యువకులు మహిళలు పార్టీలో చేరగా దాసరి ఉష వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మాజీ జెడ్పిటిసి ఈర్ల కొమరయ్య పెద్దపెల్లి జడ్పిటిసి బండారి రామ్మూర్తి, పెద్దపల్లి కౌన్సిలర్ పోతాని పురుషోత్తం, రాజం మహంతా కృష్ణ యాదవ్, సాబీర్ ఖాన్, మాజీ వార్డ్ సభ్యులు మర్రిపల్లి సతీష్- జలజ, సిరవేణి స్వప్న పెద్దపల్లి పట్టణ ప్రధాన కార్యదర్శి ఎండి అజీమ్, గంగుల సతీష్, ఖలీల్, సంతోష్, రుమన్, రాకేష్, సంపత్, రంగి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటా ప్రచారంలో బిఆర్ఎస్ నాయకులు



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా నవంబర్ 18 అక్షరం న్యూస్:** కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులు గడపగడప ప్రచారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కరపత్రాలతో ప్రచారం చేస్తూ మాట్లాడుతూ మా ప్రియతమా ఎమ్మెల్యే పెద్దపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్ రెడ్డిని లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపించాలని అలాగే ఎన్ని ప్రభుత్వాలు మారిన ఎంతోమంది ఎమ్మెల్యేలు చేయని అభివృద్ధి మనోహర్ రెడ్డి చేసి చూపించారని వచ్చే ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలుపుంచుకొని ముందు ముందు ఇంకా ఎంతో అభివృద్ధి చేయించుకోవలసిన బాధ్యత మనకుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు వొడ్నాల శ్రీనివాస్, ఎండి ఖజీర్, బూర్ల రవి, ఎండి ఫకీర్, పులి రాంరెడ్డి, బర్ల తిరుపతి, బుర్రి కుమార్ తదితరులు పాల్గొన్నారు

## బోధనా కౌశలాలు పెంపొందించుకోవాలి..

**- స్టేట్ సెక్టోరల్ అధికారి ఉషారాణి**



**పెద్దపల్లి టౌన్ నవంబరు 18 అక్షరం న్యూస్:** విద్యార్థులకు మెరుగైన విద్యను అందిచ్చుటకు ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు బోధన నైపుణ్యం పెంపొందించుకోవాలని సమగ్ర శిక్ష స్టేట్ సెక్టోరల్ అధికారి ఉషారాణి పేర్కొన్నారు. ఈరోజు పెద్దపల్లి లోని బాలుర ఉన్నత పాఠశాలలో జరిగిన స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో ఆమె ముఖ్యతిథిగా పాల్గొని ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా సెక్టోరల్ అధికారి పి. ఎం. షేక్, పెద్దపల్లి మండల విద్యాధికారి టి. సురేందర్ కుమార్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నవంబర్ 30 నాడు ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి

**- రామగుండం నియోజకవర్గ పరిధిలో ఓటు ప్రాముఖ్యత,ఓటు హక్కు పై అవగాహన సదస్సు**



**ప్రజా చైతన్య యాత్ర....గోదావరిఖని ప్రతినిధి/ పెద్దపల్లి/ నవంబర్ 18/అక్షరం న్యూస్:** 23-రామగుండం నియోజకవర్గ పరిధిలో జిల్లా అదనవు కలెక్టర్(స్థానిక సంస్థలు),రామగుండం నియోజకవర్గ రిటర్నింగ్ ఆఫీసర్ ఆర్.ఓ అరుణశ్రీ ఐఏఎస్ ఆదేశాల మేరకు స్వీప్ నోడల్ అధికారి స్వరూప రాణి,మీడియా అండ్ కమ్యూనికేషన్ నోడల్ అధికారి రజనీ ఆధ్వర్యంలో శనివారం ఓటరు అవగాహన సదస్సులు నిర్వహించారు.దరామగుండం మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో రామగుండం రిటర్నింగ్ అధికారి అరుణశ్రీ ఆదేశాల మేరకు స్వీప్ ఆధ్వర్యంలో రామగుండం పట్టణ సమైక్య అధ్యక్షులు,సభ్యులకు, ధనశ్రీ పట్టణ సమైక్య సభ్యులకు ఓటరు అవగాహన స్వీప్ మీద సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఓటు హక్కు ప్రాముఖ్యత, అవగాహన పట్టణంలోని అన్ని సంఘాల స్థాయిలో విస్తరించాలని,అదేవిధంగా అన్ని సమైక్య సమావేశాలు నిర్వహించి సంఘ సభ్యులకు వారి ఓటు హక్కును వినియోగించుకోవాలని,ఓటు ప్రాముఖ్యత పై అవగాహన కల్పించాలని తెలియజేశారు. రామగుండం నియోజకవర్గం పరిధిలో చైతన్య రథంతో కళాజాతర బృందం కళాకారులచే శారద నగర్, ప్రభుత్వం జూనియర్ కళాశాల,గవర్నమెంట్ హాస్పిటల్ బ్యాక్ సైడ్,శనివారం మార్కెట్ ఏరియా, మనో చైతన్య ఆపోజిట్ (గాంధీనగర్) ప్రాంతాల్లో ఓటరు అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. ఓటు ప్రాధాన్యత గురించి కళాకారులు గేయ,ఆట, పాటలతో ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సి. హెచ్. నాగేశ్వర్,పి. డి. అర్బన్, మీడియా నోడల్ అధికారి రజిని,టి. ఎం. సి. శ్వేత మెప్మా సి ఓ. లు,మెప్మా సిబ్బంది,జూనియర్ అసిస్టెంట్ లు,మునిసిపల్ సిబ్బంది,ఐ. సి. డి. ఎస్. సిబ్బంది,ఆర్. పి. లు,ఆశవర్కర్లు,అంగన్వాడీ సిబ్బంది,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# దాసరి ఉష ఎన్నికల ప్రచారం...

**- బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలకు ఓటు వేసి మోసపోయింది చాలు బీఎస్పీ మేనిఫెస్టోను వివరించి ఓటు వేయాలని తెలిపిన దాసరి ఉష**



**పెద్దపల్లి టౌన్ నవంబర్ 18 అక్షరం న్యూస్:** ప్రతి కుటుంబానికి రూ. 15 లక్షల ఆరోగ్య బీమా ప్యాకేజీ అందిస్తామని బీఎస్పీ తన మేనిఫెస్టోలో ప్రకటించిందని పెద్దపల్లి బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి ఉష ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రజలకు వివరిస్తూ వచ్చే అసెంబ్లీ ఎలక్షన్లో బీఎస్పీకి ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు పెద్దపల్లి పట్టణంలో 31 32 వార్డులలో గడపగడపకు ప్రచారం నిర్వహించి ఇంటింటికి బీఎస్పి మ్యానిఫెస్టో లోని సంక్షేమ పథకాలు వివరించారు అనంతరం మాట్లాడుతూ కాన్షీ యువ సర్కార్ పేరిట యువతకు అయిదేళ్లలో పది లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పారు ఆ పది లక్షల ఉద్యోగాల్లో మహిళలకు యాభై శాతం రిజర్వేషన్ కల్పిస్తామన్నారు ప్రతి మండలంలో ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటు చేస్తామని ప్రతి ఏడాది మండలానికి 100 మంది విద్యార్థులకు విదేశీ విద్యను అందిస్తామని తమ మేనిఫెస్టోలో పేర్కొన్నట్లు తెలిపారు రైతులకు ప్రతి పంటకు మద్దతు ధర కల్పిస్తామన్నారు ప్రతి సంవత్సరం రూ. 25వేల కోట్లతో పౌష్టికాహార ఆరోగ్య బడ్జెట్ ప్రవేశ పెడతామన్నారు భీమ్ రక్షా కేంద్రాల కింద వృద్ధులకు వసతి ఆహారం వైద్య అందిస్తామన్నారు బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలకు ఓట్లు వేసి మోసపోయింది చాలని అన్నారు ఇన్నేళ్లు అగ్రవర్ణ పాలనైన బీఆర్ఎస్ కాంగ్రెస్ బీజెపిలకు ఓట్లు వేసి మోసపోయింది చాలు ఇప్పుడు మన ఇంటి పార్టీ అయినా బీఎస్పి మన నాయకులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ త్యాగం చేసి వచ్చారని తప్పకుండా ఏనుగు గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు అనంతరం పట్టణానికి చెందిన పలువురు యువకులు మహిళలు పార్టీలో చేరగా దాసరి ఉష వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మాజీ జెడ్పిటిసి ఈర్ల కొమరయ్య పెద్దపెల్లి జడ్పిటిసి బండారి రామ్మూర్తి పెద్దపల్లి కౌన్సిలర్ పోతాని పురుషోత్తం రాజం మహంతా కృష్ణ యాదవ్ సాబీర్ ఖాన్ మాజీ వార్డ్ సభ్యులు మర్రిపల్లి సతీష్-జలజ సిరవేణి స్వప్న పెద్దపల్లి పట్టణ ప్రధాన కార్యదర్శి ఎండి అజీమ్ గంగుల సతీష్ ఖలీల్ సంతోష్ రుమన్ రాకేష్ సంపత్ రంగి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మాలోత్ రాందాస్ నాయక్ గెలుపు కోసం కృషి చేయాలి...

**- టిపిసిసి కార్యదర్శి కట్ల రంగారావు**

**ఖమ్మం /వైరా నవంబర్ 18( అక్షరంన్యూస్):** వైరా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాలోతు రాందాస్ నాయక్ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి. పాలడుగు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల నాయకుల సమావేశంలో పాల్గొని టిపిసిసి కార్యదర్శి కట్ల రంగారావు ప్రసంగిస్తూ. రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్కు పార్టీకి ప్రజల్లో మంచి ఆదరణ ఉందని దీనిలో భాగంగా వైరా నియోజకవర్గంలో కూడా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పుట్ట రామారావు, కట్ల సాయికిరణ్,బోయిన రాంబాబు, గణపారపు కృష్ణయ్య, మనిగ సైదా, మహమ్మద్ అలీ, పుట్ట రాంబాబు, ఎం నవీన్, కట్ల సంతోష్, కట్ల నాగరాజు, నంద్రు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# 22న యాదవ కురుమల ఆత్మీయ సమ్మేళనం

**- డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర కార్యదర్శి మచ్చ శ్రీనివాసరావు, టిపిసిసి మెంబర్ పుచ్చకాయల వీరభద్రం**




**ఖమ్మం/తల్లాడ నవంబర్ 18 (అక్షరంన్యూస్):** యాదవ కురుమలను మాయ మాటలతో నమ్మకద్రోహంతో మోసం చేసిన కెసిఆర్ ను గద్యదించాలని సంకల్ప దీక్షతో ఈనెల 22న పొంగులేటి క్యాంప్ ఆఫీస్ పక్కన ఎస్ ఆర్ కన్వెన్షన్ హాల్ లో ఖమ్మం నియోజకవర్గం యాదవ కురుమల ఆత్మీయ సమ్మేళనం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో యాదవులు కురుమలు భారీ ఎత్తున పాల్గొని జయప్రదం చేయవలసిందిగా అఖిలభారత యాదవ మహాసభ జిల్లా గౌరవాధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్ , రాష్ట్ర కార్యదర్శి మచ్చా శ్రీనివాసరావు యాదవ్, టిపిసిసి మెంబర్ పుచ్చకాయల వీరభద్రం, కార్పొరేటర్ పల్లెబోయిన భారతి చంద్రం పిలుపునిచ్చారు. శనివారం ఖమ్మం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు క్యాంప్ ఆఫీసులో ఈనెల 22న జరిగే యాదవ కురుమల ఆత్మీయ సమ్మేళనం కరపత్రంను ఆవిష్కరించడం జరిగింది. తదనంతరం జరిగిన సమావేశంలో మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో గొర్రెల సంఘాలు మరియు ఫెడరేషన్ ఏర్పాటు చేయడం జరిగిందని, గొర్రెలకు ఇన్సూరెన్స్, ఎన్సీడీసీ, బ్రీడింగ్ ర్యామ్ ర్యామ్ లామ్స్ లాంటి స్కీములు ద్వారా గొర్రెల మంజూరు చేయడం జరిగిందని, ఈనాడు గొర్రెలు ఇస్తానని డీడీలు కట్టించుకుని మోసం చేసిన కేసీఆర్, కార్పొరేషన్ పరిధిలో గొర్రెలకు బదులు పాడి గేదెలు ఇస్తానని వాగ్దానం చేసిన కేసీఆర్ నమ్మకద్రోహం చేశారని తెలిపారు. తెలంగాణ సాయుధ పోరాటంలో తొలి అమరవీరుడు దొడ్డి కొమరయ్య ఇచ్చిన స్ఫూర్తితో మలిదశ తెలంగాణ పోరాటంలో అగ్ర భాగాన నిలిచిన యాదవ కురుమలను తెలంగాణ వచ్చాక నమ్మకద్రోహం చేసి, గొర్రెల పంపిణీ పథకం అడ్డుపెట్టుకొని వందల కోట్ల రూపాయలు దోచుకున్నాడని, ఇలాంటి నిరంకుశత్వ కెసిఆర్ ని ఓడించడమే లక్ష్యంగా యాదవ కురుమలంతా ఏకతాటిపైకి రావాలని వక్తలుపిలుపునిచ్చారు. నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావుని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మలీదు జగన్, మలీదు వెంకటేశ్వర్లు,చేతుల నాగేశ్వరరావు పెద్ద పాపారావు,బమ్మిడి శ్రీనివాస్, మారుతి బీరేష్ చింతల ఉపేందర్, పల్లెబోయిన రవి దొంగల సీతారాములు అంగడాల నరసింహారావు, దాసరి శివ జోన బోయిన పాపయ్య దొంతబోయిన నరసింహారావు, పొదిలి ఆదినారాయణ గుంటి వెంకన్న, బొలిగొర్ల తిరుమలరావు, కాల్వ నరసింహారావు పొదిలి భూపతి పొదిలి ఉపేందర్, పల్లె బోయిన శ్రీనివాసరావు, బట్ట కోటయ్య, బాతుల సుధాకర్, ఏరే మల్లేశం, దొంతబోయిన ఉపేందర్, రఘురాం తదితరులు పాల్గొన్నారు

# మోసపు మాటలు నమ్మి ఆగం కావొద్దు..

**- మదన్ లాల్ గెలుపు పక్కా..ఒక్క చాన్స్ బూటకం..**
**- కాంగ్రెస్ వల్ల అయ్యేదేది లేదు..**
**- వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే..**
**- మూడోసారి కేసీఆర్ సీఎం కావడం తథ్యం..**
**- కొణిజర్ల మండలంలో మదన్ లాల్ విజయాన్ని కాంక్షిస్తూ ఎంపీ నామ నాగేశ్వరరావు ఎన్నికల ప్రచారం**



**ఖమ్మం/ తల్లాడ నవంబర్ 18 (అక్షరంన్యూస్):** ఒక్క చాన్స్ అంటూ మాయ , మోసపు మాటలు చెబుతున్న వారిని నమ్మి ఆగం కావొద్దని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం ఎంపీ , వైరా నియోజకవర్గ ఇంచార్జి నామ నాగేశ్వరరావు అన్నారు.వైరా బీఆర్ఎస్ అభ్యర్థి బాణోత్ మదన్ లాల్ విజయాన్ని కాంక్షిస్తూ శనివారం కొణిజర్ల మండలం అంజనాపురం, గుబ్బగుర్తి తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ నామ మాట్లాడుతూ పదకొండు సార్లు పాలించిన కాంగ్రెస్ మళ్ళీ ఒక్కసారి అవకాశం ఇవ్వండని అడగడంలో అర్థం లేదన్నారు. పాలించిన కాలంలో ప్రజలకు ఏమి చేయని ఆ పార్టీ ఇప్పుడొచ్చి ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజల్ని బురిడీ కొట్టిస్తుందని అన్నారు. ఆ పార్టీ ట్రాప్ లో పడొద్దని అన్నారు. వారి హయాంలో కరెంట్, నీళ్లు, పెట్టుబడులు లేక అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి అన్నదాతలు ఆత్మహత్యలు చేసుకున్నారని దుయ్యబట్టారు. కేసీఆర్ నేతృత్వంలో ఈ పదేళ్ళలో రాష్ట్రంలో దేశంలోనే నెంబర్ వన్ అభివృద్ధి జరిగిందన్నారు. రైతు బంధు , ఉచిత విద్యుత్ తో రైతుల కష్టాలు తీరియన్నారు. పెట్రో ఉత్పత్తుల ధరలు పెంచి జనం నడ్డి విరిచారని, ఈ విషయమై తాను పార్లమెంట్ లో ఎన్నో సార్లు పోరాడినా పట్టించు కోలేదన్నారు. అందుకే కేసీఆర్ మూడోసారి అధికారంలోకి రాగానే రూ.800 భారాన్ని భరించి, రూ. 400 కే గ్యాస్ బండ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. మేనిఫెస్టో బ్రహ్మాండంగా ఉందని, వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, మూడోసారి సీఎం అయ్యేది కేసీఆరేనని , ఇక్కడ మదన్ లాల్ గెలవడం ఖాయమని నామ నాగేశ్వరరావు స్పష్టం చేశారు. ఈ ప్రచార కార్యక్రమాల్లో మండల కోర్ కమిటీ సభ్యులతో పాటు పార్టీ మండల అధ్యక్షులు చిరంజీవికార్యదర్శి ఏలూరి శ్రీనివాసరావు, రైతు బంధు నాయకులు కిలారు మాధవరావు, నాయకులు పోట్ల శ్రీను, జెట్పీటీసీ పోట్ల కవిత , పొగుల శ్రీనివాసరావు, పాసంగులపాటి శ్రీనివాసరావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోడపోతుల బాబు , తనికెళ్ల సర్పంచ్ చల్లా మోహన్ రావు, జెట్పీ కో అప్షన్ మోళనా, బోయినపల్లి కృష్ణమూ ర్తి,అంజనాపురం , గుబ్బగుర్తి సర్పంచ్ లు నాగజ్యోతి రాంబాబు, మీర్జా రోషన్ బేగ్, ఉప్పలచెలక సర్పంచ్ మాన్ సింగ్, సామినేని నర్సయ్య, బోజరాజు, పాపారావు, మోరంపూడి ప్రసా ద్, నామ సేవా సమితి నుంచి చీకటి రాంబాబు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గుబ్బ గుర్తిలో పెద్దమ్మ తల్లి ఆలయాన్ని ఎంపీ నామ సందర్శించి, పూజలు చేశారు.అనంతరం చర్చిని కూడా సందర్శించారు. ఓటు అడిగే హక్కు మాకే ఉంది..

**మదన్ లాల్ ను గెలిపించి, అసెంబ్లీకి పంపాలి: కొణిజర్ల మండలం గుబ్బగుర్తి ఎన్నికల ప్రచారంలో ఎంపీ నామ నాగేశ్వరరావు**

బీఆర్ఎస్ ను ఎందుకు గెలిపించాలంటే ఈ పదేళ్ల కాలంలో కేసీఆర్ తెలంగాణా రాష్ట్రాన్ని అన్ని విధాలా పెద్ద ఎత్తున అభివృద్ధి చేశారని, ఓటు అడిగే హక్కు బీఆర్ఎస్ కు మాత్రమే ఉందని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం ఎంపీ , వైరా నియోజకవర్గ ఇంచార్జ్ నామ నాగేశ్వరరావు అన్నారు. కొణిజర్ల మండలం గుబ్బగుర్తి లో మదన్ లాల్ విజయాన్ని కాంక్షిస్తూ ఎంపీ నామ శనివారం ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఎంపీ నామ మాట్లాడుతూ " నేను రైతు బిడ్డను... మా నాన్న వ్యవసాయం చేశారు. రైతులు పెట్టుబడులు కోసం బయట అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి, కట్టలేక ఆత్మహత్యలు చేసుకునే వారు.. పల్లెటూరి ప్రజల కష్టాలు దగ్గరగా చూశానని అన్నారు. కానీ కేసీఆర్ వల్ల నేడా పరిస్థితి సమూలంగా మారిపో యిందన్నారు. రైతు బంధు తో అన్నదాతలు ఆనందంతో పండుగ వాతావరణం లో వ్యవసాయం చేసుకుంటున్నారని, పల్లెలు పాడి పంటలు, ధాన్యపు రాసులతో కళకళ లాడుతున్నా యని పేర్కొన్నారు. కాంగ్రెస్ వస్తే ఆగమాగం అవుతుందని, అందరూ ఆలోచించి , నిర్ణయం తీసుకోవాలన్నారు. ఉన్న పథకాలు కొనసాగాల న్నా...కొత్త మేనిఫెస్టో అమలుకావాలన్నా బీఆర్ఎస్ అభ్యర్థి మదన్ లాల్ ను మంచి మెజార్టీతో గెలిపించి, అసెంబ్లీకి పంపించి, ఆశీర్వదించాలని నామ కోరారు. కార్యక్రమంలో మండల, గ్రామ నాయకు లు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చర్చిని సందర్శించారు.

**ఎంపీ నామ పరామర్శ..**

ఈ సందర్భంగా గ్రామంలో అనారోగ్యంతో ఉన్న వడ్లమూడి నాగభూషణం ను పరామర్శించి, యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. జాగ్రత్తగా ఉండాలని భరోసా ఇచ్చారు.

## ఈవిఎం గోదాంను తనిఖీ చేసిన కలెక్టర్

**- జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్**



**పెద్దపల్లి ప్రతినిధి, నవంబర్ -18 అక్షరం న్యూస్:** పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులో గోదాం నెంబర్ 3 లోని ఈవిఎం గోదాంను కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ శనివారం అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి పరిశీలించారు. జిల్లాలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ తర్వాత పెద్దపల్లి, రామగుండం, మంథని అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన ఈవీఎం యంత్రాలను తీసుకొని వచ్చి భద్రపరిచేందుకు వీలుగా మార్కెట్ యార్డ్ లోని 3వ నెంబర్ గోదామును సిద్ధం చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట తహసిల్దార్ రాజ్ కుమార్, ఎన్నికల డిప్యూటీ తహసిల్దార్ ప్రవీణ్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం



**రాజన్న సిరిసిల్ల జిల్లా/ ఎల్లారెడ్డిపేట/ అక్షరం న్యూస్/ నవంబర్ :18**మండల కేంద్రంలో ప్రచారంలో భాగంగా గౌడ సంఘం సభ్యులను కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కేకే మహేందర్ రెడ్డి కి మద్దతు గా హస్తం గుర్తు కు ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు. ఈప్రచరంలో జిల్ల కార్యదర్శి గిరిధర్ రెడ్డి,మానుక నాగరాజు, పందిర్ల శ్రీను , గౌడ సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను ఓటర్లకు వివరించారు.

## కాంగ్రెస్ గెలుపుకు పూసల సంఘం కృషి




**పెద్దపల్లి టౌన్ నవంబర్ 18 అక్షరం న్యూస్:** కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పూసల సంఘం కృషి చేస్తుందని తెలంగాణ పూసల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుడ్ల సమ్మయ్య, జిల్లా అధ్యక్షుడు పొదిల కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి ముద్రకోల తిరుపతి ప్రకటించారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో శనివారం మీడియా సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రకటించిన మేనిఫెస్టోలో పూసల సామజిక వర్గాన్ని సంచార జాతులుగా గుర్తించడంపట్ల హర్షం వ్యక్తం చేశారు. నాటి కాంగ్రెస్ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి పూసల కులాన్ని బీసీ డి నుండి ఏ కు మార్చారని గుర్తు చేశారు. ఎన్నో ఏళ్లుగా పోరాటం చేస్తున్న మా గోసను విన్న కాంగ్రెస్ సంచార జాతుల్లో చేర్చి సంక్షేమానికి కృషి చేస్తామని ప్రకటించడాన్ని స్వాగతించారు. సంచార జాతులకు ప్రత్యేక ఫెడరేషన్ ఏర్పాటు చేసి సంక్షేమానికి పెద్దపీట వేయాలని కోరారు. పూసల కులాన్ని గుర్తించిన కాంగ్రెస్ విజయంలో తాము పాలుపంచుకుంటామని తెలిపారు. సమావేశంలో సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కమ్మ కిషన్, నాయకులు ముద్రకోల రాజయ్య పాల్గొన్నారు.

## గడపగడపకు బిఆర్ఎస్ విస్తృత ప్రచారం



**రాజన్న సిరిసిల్ల జిల్లా /ఎల్లారెడ్డిపేట/ అక్షరం న్యూస్/ సెప్టెంబరు :18** గడపగడపకు బిఆర్ఎస్ ఎల్లారెడ్డిపేట పట్టణ శాఖ ఆధ్వర్యంలో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. మండల కేంద్రంలోని గడపగడపకు అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరిస్తూ బిఆర్ఎస్ మేనిఫెస్టో కరపత్రాల ద్వారా ప్రచారం నిర్వహిస్తున్నారు. సిరిసిల్ల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మంత్రి కేటీఆర్ ను కారు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని ఓటర్లను కోరారు. రాష్ట్రంలో ముచ్చటగా మూడోసారి ముఖ్యమంత్రిగా కేసీఆర్ ను మంత్రి కేటీఆర్ ను ఆశీర్వదించి నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందేందుకు గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. పట్టణ శాఖ అధ్యక్షులు బండారి బాల్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు నాయకులు, కార్యకర్తలు ప్రచారంలో పాల్గొన్నారు.

## భాజపా ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం



**రాజన్న సిరిసిల్ల జిల్లా /ఎల్లారెడ్డిపేట /అక్షరం న్యూస్/ నవంబర్ :18** భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. శనివారం మండల కేంద్రంలో బిజెపి నాయకులు కరపత్రాల ద్వారా సిరిసిల్ల భాజపా అభ్యర్థి రాణి రుద్రమదేవికి మద్దతు తెలిపి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని ఓటర్లను కోరారు. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించారు. ప్రచారంలో జిల్లా భాజపా ఉపాధ్యక్షులు గుండాడి వెంకట్ రెడ్డి, బందారపు లక్ష్మారెడ్డి, మిరియాల్ రవి, భజపు నాయకులు తదితరులు ఉన్నారు.

## శ్రీ దుర్గా మాతకు ఘనంగా ఒడి బియ్యం సమర్పణ



**రాజన్న సిరిసిల్ల జిల్లా /ఎల్లారెడ్డిపేట/ అక్షరం న్యూస్ / నవంబర్: 18** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని శ్రీ దుర్గా మాత ఆలయం వద్ద శనివారం ప్రత్యేక పూజలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ దుర్గా మాత కు శ్రీ దుర్గా మాత సేవకురాలు దుంపెన స్రవంతి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం మహిళలు ఒడి బియ్యం సమర్పించుకున్నారు.

అనంతరం ఆలయం వద్ద అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీ దుర్గామాత ఆలయ కమిటీ అధ్యక్షులు రావుల మల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి , బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు బండారి బాల్ రెడ్డి , ఆలయకమీటీ సభ్యులు కవి రచయిత దుంపేన రమేష్ , యమగొండ బాల్ రెడ్డి, సాంభన్న , శ్రీ దుర్గామాత ఆలయ కమిటీ మహిళలు మానస, మంజుల, శిరీష, మీనా, పద్మ, లక్ష్మి, వరలక్ష్మి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కు ఓటు వేస్తే బిఆర్ఎస్‌కు వేసినట్టే..

**- బీజేపీ అభ్యర్థి బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి**



**కోహెడ/సిద్దిపేట,నవంబర్ 18(అక్షర న్యూస్):** కొనడానికి కేసీఆర్, అమ్ముడుపోవడానికి కాంగ్రెసొళ్ళు రెడీగా ఉన్నారని, కాంగ్రెస్ కు ఓటు వేస్తే బిఆర్ఎస్ కు ఓటు వేసినట్లేనని హుస్నాబాద్ బిజెపి అభ్యర్థి బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి అన్నారు. కోహెడ మండలం మైసంపల్లి, కాచాపూర్, చెంచల్ చెర్వుపల్లి, కూరేళ్ల, గొట్లమిట్ట, పకిర్ పల్లి,నారాయణపూర్, విజయ్ నగర్ కాలనీ గ్రామాల్లో పార్టీ శ్రేణులతో కలిసి బోమ్మ శ్రీరామ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బొమ్మ శ్రీరామ్ మాట్లాడుతూ కాంగ్రెస్ అభ్యర్థి పొన్నం ప్రభాకర్ కులం పేరుతో హుస్నాబాద్ లో కుల రాజకీయాలు చేస్తున్నాడని మండి పడ్డారు. కులాల పేరిట చిచ్చు పెట్టే వారిని నమ్మవద్దని, వారు కేవలం ఓట్ల కోసం మాత్రమే వస్తున్నారని ఆరోపించారు. ఇసుక దందా, గుటుక దందా, మద్యం వ్యాపారాలు తనకు లేవన్నారు. పదేళ్లుగా వెనుకబడ్డ హుస్నాబాద్ ప్రాంతాన్ని ఏ విధంగా అభివృద్ధి చేయాలనే ఆలోచనే తన మనుసులో ఉందన్నారు. అనునిత్యం హుస్నాబాద్ ప్రాంత అభివృద్ధిని కాంక్షించిన బొమ్మ వెంకన్న కుమారుడిగా మీ ప్రాంత బిడ్డగా మీ ముందుకు వస్తున్న తనకు కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి గెలిపించి దొరలను తరిమివేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు ఖమ్మం వేంకటేశం, ప్రధానకార్యదర్శి జాలిగం రమేష్, ఆయా గ్రామాల గ్రామశాఖ బూత్ అధ్యక్షులు బొమ్మగాని రంజిత్, మారుపాక రాజు, రేవోజు రమేష్, పిడిశెట్టి తిరుపతి, కొండేటి నగేష్, చిట్యాల ఐలయ్య, పొన్నాల సాగర్, అందవేని రాములు, కాతం రాజశేఖర్ రెడ్డి, తో పాటుగా వివిధ బాధ్యతల్లో ఉన్న నాయకులు గుగ్గిళ్ల శ్రీనివాస్, బండ జగన్ యాదవ్, ఉపసర్పంచ్ హనుమండ్ల శ్రీనివాస్ రెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ బండారు బాలరాజు,సొసైటీ డైరెక్టర్ మ్యాకాల సురేందర్ రెడ్డి,నాయకులు చిట్యాల లింగయ్య, చేపూరి తిరుపతి, బొమ్మగాని శివకుమార్, గాజుల వేంకటేశ్వర్లు, కక్కర్ల దామోదర్, కంది సత్యనారాయణ రెడ్డి, బింరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎదులపురం రాజు, మామిడి కుమార్, వేముల రమేష్, గూడూరి కుమార్ స్వామి, కందుకూరి రాములు,ఎడమల రాజు,ఎదులపురం రాజు, దానవేని రమేష్, బండారు నరేష్, సాయి, చామంతుల మహేష్, ముంజ సాగర్, మౌటం రాజు, రాగుల రాజు, ఉత్తునూరి శ్రీకాంత్, మాటేటి వేణు, తదితరులు పాల్గొన్నారు.

# దళిత బంధు ఇచ్చే బాధ్యత నాదే...ఎమ్మెల్యే సండ్ర

**- బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సండ్ర వెంకట వీరయ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎన్నికల ప్రచారం: ఎంపీ బండి. పార్థసారథి రెడ్డి, మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్, కొండూరు సుధాకర్**

**- కాంగ్రెస్ పార్టీకి 11సార్లు అధికారం ఇచ్చిన చేయని అభివృద్ధిని బీఆర్ఎస్ ప్రభుత్వం చేసి చూపింది: ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య**



**ఖమ్మం/తల్లాడ నవంబర్ 18 (అక్షరంన్యూస్):** తల్లాడ మండలం నూతనకల్, గూడూరు, ముద్వా గూడూరు, వెంకట్రా రాముని తండా, రామచంద్రపురం, బిల్లుపాడు, కొత్త వెంకటగిరి, అంజినాపురం, తెలగావరం, గోపాలపేట, అన్నారుగూడెం,గ్రామల్లో శని వారం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య , రాజ్యసభ సభ్యులు బండి పార్థసారధి రెడ్డి ,మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్,కొండూరు సుధాకర్ , పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే సండ్ర మాట్లాడుతూ.. సత్తుపల్లి నియోజకవర్గంలో గత 15 సంవత్సరాలనుండి మీ కుటుంబ సభ్యుడిలాగా నన్ను ఆదరించి 3 సార్లు గెలిపించారు. తెలంగాణ రాకమందు ఎలా ఉంది, తెలంగాణ వచ్చిన తర్వాత ఎలా ఉంది. ప్రతి ఒక్కరూ గమనించాలి. కాంగ్రెస్ ప్రభుత్వానికి 11 సార్లు అధికారం ఇస్తే దళిత బంధు లాంటి పథకాన్ని పెట్టాలని వాళ్లు ఏ రోజు ఆలోచించలేదు. సాధించి తెచ్చుకున్న తెలంగాణలో ముఖ్యమంత్రి కేసీఆర్ అట్టడుగునా ఉన్న దళితుల గురించి ఆలోచించి, ఈ దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టి, వారి జీవితాలను మార్చే విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయం తీసుకొనున్నారు. సత్తుపల్లి నియోజకవర్గంలో డిసెంబర్ నెలలో క్రిస్టమస్ పండుగ లోపే ప్రతి దళిత కుటుంబానికి దళిత బంధు ఇచ్చే విధంగా నేను కృషి చేస్తానని అన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాతనే పింఛన్ 200 రూపాయలు ఉన్నది 2000 వరకు పెంచడం జరిగింది. వికలాంగులకు 4016/- చేసారు, రైతుబంధు, రైతు బీమా, ఉచిత కరెంటు, కళ్యాణ లక్ష్మి, అనేక పథకాలు ఈ తెలంగాణ ప్రభుత్వంలో చేయడం జరిగింది. మళ్లీ ఇప్పుడు కొత్తగా ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత భూమిలేని నిరుపేదలకు ఐదు లక్షల రూపాయల బీమా, గ్యాస్ బండ 400 రూపాయలకే, ఆరోగ్యశ్రీ ద్వారా ప్రతి పేదవాడికి 15 లక్షలు రూపాయలు వరకు సదుపాయం కల్పించడం, మహిళలకు సౌభాగ్య లక్ష్మి కింద ప్రతినెల 3000 రూపాయలు వారి ఎకౌంట్ కే వేసే విధంగా మన ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం ఏర్పాటు చేయగానే వీటిని అమలు చేయడం జరుగుతుంది. కాబట్టి పనిచేసే ప్రభుత్వానికి మీ మద్దతు ఉండాలని, ఈనెల 30వ తారీఖున జరిగే అసెంబ్లీ ఎన్నికలలో కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో నన్ను గెలిపించి, అసెంబ్లీకి పంపించాలని మీ అందరి ఆశీర్వాదమే నాకు శ్రీరామ రక్ష అని అన్నారు. ఈ కార్యక్రమం లో డిసిఎంఎస్ చైర్మన్ రాయల వెంకట శేషగిరి రావు, ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, వైరా వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ధూపాటి భద్రరాజు, బి. ఆర్.ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రెడ్డం. వీర మోహన్ రెడ్డి, రైతుబంధు మండల అధ్యక్షుడు దుగ్గిదేవర వెంకటలాల్, సర్పంచ్ తూము శ్రీనివాసరావు,నాయుడు. శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ శెట్టిపల్లి లక్ష్మణరావు, వెంగన్నపేట బి ఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు దూదిపాల్ల శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ నాగమణి, ఎంపీటీసీ రుద్రాక్ష బ్రహ్మం, తదితరులు పాల్గొన్నారు.





# కేటీఆర్ మాకు దైవం మా మద్దతు కేటీఆర్‌కే

**?- బండ లింగంపల్లి ముదిరాజుల తీర్మానం**



**రాజన్న సిరిసిల్ల జిల్లా/ ఎల్లారెడ్డిపేట్ /అక్షరం న్యూస్/ నవంబర్: 18**కేటీఆర్ మాకు దైవం అంటూ శాసనసభ ఎన్నికలలో కేటీఆర్ కే మా మద్దతు ఉంటుందని భారీ మెజార్టీతో గెలిపించుకుంటమాని బండ లింగంపల్లి ముదిరాజులు రాష్ట్ర నాయకులు పర్శ హన్మాండ్లు సమక్షంలో తీర్మానం చేశారు. శనివారం మండలంలోని బండ లింగంపల్లిలోని ముదిరాజు కమ్యూనిటీ హాల్లో ముదిరాజ్ సంఘం గ్రామ శాఖ అధ్యక్షుడు మాచర్ల ఎల్లం అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ ముదిరాజ్ సంఘం నాయకులు పర్శ హన్మండ్లు హాజరైయ్యారు.అనంతరం వారు మాటాడుతూ బండ లింగంపల్లి ముదిరాజులు కేటీఆర్ కు మద్దతు ఇవ్వడం పట్ల వారికి ధన్యవాదాలు తెలియ జేస్తూ అభినందించారు. బండలింగంపల్లి ముదిరాజుల సమస్యలను కేటీఆర్ దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కొంతమంది నాయకులు కేటీఆర్ ను కలవకుండా ఇన్ని రోజులు మమ్ములను అడ్డుకున్నారని కనీసం మా ఊరికి వచ్చినప్పుడు కూడా అవకాశం ఇవ్వలేదని ఇప్పటికైనా కేటీఆర్ ను కలిసేందుకు మాకు అవకాశం ఇప్పివ్వాలని వారు విజ్ఞప్తి చేశారని అతి త్వరలో మంత్రి కేటీఆర్ తో బండ లింగంపల్లి ముదిరాజు నాయకులను కల్పిస్తానని ఈ సందర్భంగా పర్శ హన్మాండ్లు వారికి మాట ఇచ్చారు. వచ్చే స్థానిక సంస్థలలో ముదిరాజుల జనాభా ఎక్కువ ఉన్న గ్రామాలలో సర్పంచులుగా, ఎంపీటీసీలుగా అవకాశం ఇవ్వాలని కేటీఆర్ ను ఒప్పిస్తామని ఈ సందర్భంగా పర్శ హన్మాండ్లు తెలిపారు. రైతుబంధు, రైతు బీమా, వృద్ధాప్య, దివ్యాంగ, బీడీ కార్మిక పెన్షన్స్, కెసిఆర్ కిట్టు వంటి పథకాలు జయప్రదంగా నడుస్తున్నాయని కొత్తగా కెసిఆర్ బీమా అందరికీ ధీమా అనే పథకం 93 లక్షల మందికి ఉపయోగపడుతుందని అతి త్వరలో ఈ పథకం దేశంలోనే ఒక గొప్ప పథకముగా రూపొందుతుందని పర్శ హన్మాండ్లు తెలిపారు. ముచ్చటగా మూడోసారి బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చేందుకు కెసిఆర్ హ్యాట్రిక్ ముఖ్యమంత్రి అయ్యేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా పర్శ హన్మాండ్లు పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో మండల శాఖ అధ్యక్షుడు దేశ్ పాండే ఆంజనేయులు, గ్రామ శాఖ అధ్యక్షుడు మాచర్ల ఎల్లం, మండల నాయకులు జెల్ల సత్తయ్య, పడిగే నారాయణ, ధేశ్ పాండే రవీందర్, పెరుమాండ్ల అంజయ్య,గ్రామ నాయకులు అప్పనపల్లి ఎల్లం, మాచర్ల నర్సయ్య ,మాచర్ల ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ టీచర్స్, లెక్చరర్స్ ఆత్మీయ సమ్మేళనం...



**ఖమ్మం/ తల్లాడ నవంబర్ 18( అక్షరంన్యూస్):** ప్రైవేట్ టీచర్స్ మరియు లెక్చరర్స్ ఆధ్వర్యంలో యజమాన్యం వారి సహకారంతో ఖమ్మంలోని టిఎన్ జిఓ, ఎస్ ఫంక్షన్ హాల్లో ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పాల్గోన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ప్రైవేట్ టీచర్స్ మరియు లెక్చరర్స్ సంయుక్త కమిటి గౌరవ అధ్యక్షులు పల్లా కిరణ్ కుమార్ మరియు కోఆర్డినేటర్స్, కోసూరు శ్రీనివాస్, కోగిరెక్క ఉమాశంకర్, ఎస్ కె సిద్దాసాహెబ్, నాగేందర్, కాంతారావు మరియు ఈ కార్యక్రమనికి ప్రత్యేక ఆహ్వానితులుగా ఆర్ జే సి కృష్ణ యజమాన్యాలు పాల్గొన్నారు. పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడతూ.. త్వరలో ఏర్పడబోయే బీఆర్ఎస్ ప్రభుత్వంలో మీకు ఉన్న ప్రధాన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి వాటిని తప్పకుండా పరిషరిస్తానని అన్నారు. మీకున్న ప్రధాన డిమాండ్లు :..1. ప్రభుత్వం తరపున హెల్త్ కార్డులు..2. గృహలక్ష్మి ఇండ్ల స్థలాల కల్పన 3. టీచర్స్ మరియు లెక్చరర్స్ తరపున ప్రత్యేక సంక్షేమనిధి..4. ప్రభుత్వ గుర్తింపు కార్డులు. 5. ఆరోగ్య భీమా వర్తింపు.. తప్పకుండా నేను పరిష్కస్తానని అన్నారు. ప్రైవేట్ టీచర్స్ అండ్ లెక్చరర్స్ మంత్రి కి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు. ఖమ్మం ఆత్మీయ సమ్మేననానికి అధ్యాపకులు మరియు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరుకానున్నారు.

# తండ్రి గెలుపు కోసం తనయురాలు ప్రచారం



**అక్కన్నపేట/సిద్దిపేట,నవంబర్ 19(అక్షరం న్యూస్)** : బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే ఆభ్యర్థి వొడితల సతీష్ కుమార్ గెలుపు కోసం కుమార్తె డా.వొడితల పూజిత అక్కన్నపేట మరియు జనగామ గ్రామంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో యువతి యువకులు పాల్గొని మొదటిసారిగా మా ఓట్లు బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితల సతీష్ కుమార్ కె అని అన్నారు.ఈ సంధ్భంగా డా.వొడితల పూజిత మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని,సంక్షేమా పథకాల అమలు,రాష్ట్ర రైతాంగానికి దేశంలో ఎక్కడా లేని విధంగా 24 గంటల ఉచిత విద్యుత్తు, రైతు బంధు,రైతు భీమా,రాష్ట్ర ప్రజలకు అందుబాటులో వైద్యం,విద్య రంగంలో చేస్తున్న కృషిని,సబ్బండ వర్గాలకు ఆర్థిక భరోసా,పెన్షన్లు మరియు వివిధ రంగాల్లో శరవేగంగా జరుగుతున్న అభివృద్ధిని వివరించారు. హుస్నాబాద్ నియోజకవర్గ పరిధిలో గత పదేళ్లలో వొడితల సతీష్ కుమార్ గారు నియోజవర్గ అభివృద్ధికి చేస్తున్న నిరంతర కృషి,ప్రజా సేవలో నిమగ్నమై బడుగుబలహీన వర్గాల పెన్నిధిగా నిలిచారని అన్నారు,నిస్వార్ధ రాజకీయ నాయకుడిగా ప్రజల మనిషిగా అందరికి అందుబాటులో ఉంటూ నిరంతరం హుస్నాబాద్ అభివృద్ధికి తోడ్పడుతున్న బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సతీష్ కుమార్ గారికి నవంబర్ 30వ తారీఖు నాడు జరిగే పోలింగ్ లో భాగంగా కారు గుర్తుకే ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.కార్యక్రమంలో యువజన విభాగం అధ్యక్షులు సంపత్,బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువతి యువకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న... టీపీసీసీ కార్యదర్శి కట్ల రంగారావు



**ఖమ్మం/వైరా నవంబర్ 18 (అక్షరంన్యూస్):** రెబ్బవరం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో సమావేశమైన టీపీసీసీ కార్యదర్శి కట్ల రంగారావు. రెబ్బవరం గ్రామ కాంగ్రెస్ నాయకులు గుత్తా రామారావు, దేవరపల్లి వేణు, తగుడిశెట్టి శ్యామసుందర్,పసుపులేటి హనుమంతరావు, చింతమల్ల కోటేశ్వరరావు, రెబ్బవరం గ్రామ మాజీ సర్పంచ్ గుత్తా కళావతి, గుత్తా సిద్దు, కట్ల సంతోష్, కట్ల నాగరాజు, నంద్రు నాగరాజు, కంభంపాటి సత్యనారాయణ. తదితరులు సమావేశం అయ్యారు.

## చల్లంగా చూడు ఎల్లమ్మ తల్లి



**కోహెడ/సిద్దిపేట,నవంబర్ 18(అక్షరం న్యూస్):** ఎల్లమ్మ తల్లి దీవెనలు ప్రజలందరిపై ఉండాలని జడ్పిటిసి సభ్యురాలు నాగరాజు శ్యామల మధుసూదన్ రావు కోరారు. కోహెడ మండలంలోని తంగళ్ళపల్లి జరిగిన ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్టపన మహొత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మొక్కులు చెల్లించుకున్నారు. తల్లి ఆశీర్వాదాలు అందరిపై ఉండాలని ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. ఎల్లమ్మ తల్లి ఆలయాన్ని నిర్మించిన గౌడ కులస్తులను అభినందించారు. అనంతరం గౌడ కులస్తులు జెడ్పిటిసి దంపతులను శాలువాతో సన్మానించారు. అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాము నాగేశ్వరి శ్రీకాంత్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చుంచు శ్రీనివాస్, గౌడ కుల పెద్దలు,కులస్తులు పాల్గొన్నారు

## కొత్త ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా కార్తీక ప్రచారం



**దుబ్బాక/సిద్దిపేట్, నవంబర్ 18, (అక్షరం న్యూస్ ):** నీళ్లు నిధులు నియామకాల పేరుతో సాధించుకున్న తెలంగాణ బిఅర్ఎస్ ప్రభుత్వం నేరెవెర్చిందని బిఅర్ఎస్ మహిళ నాయకురాలు కత్తి కార్తీక అన్నారు. దుబ్బాక లోని బిఅర్ఎస్ పార్టీ కార్యాలయం లో మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. పనిచేసే ప్రభుత్వానికి పట్టం కట్టాలని,200పింఛన్ ను 2000ఇస్తున్న ఘనత కెసిఆర్ కే దక్కుతుందన్నారు.కాంగ్రెస్ పార్టీ లో పార్టీ కోసం ఎంతో కష్ట పడ్డనని రేవంత్ రెడ్డి కి మహిళలంటే చులకన అన్నారు.రేవంత్ రెడ్డి కాంగ్రెస్ టికెట్ లను రెడ్డి లకే ప్రాధాన్యత ను ఇచ్చారని తెలిపారు. దొంగ చేతిలో కాంగ్రెస్ పార్టీ పగ్గాలను అప్పజెప్పిందన్నారు. కాంగ్రెస్ పార్టీ కి ఓటస్తే నిలువెల్లా మునగడమేనని తెలిపారు మహిళా అని చూడకుండా ఇష్టం వచ్చినట్లు మాట్లాడరని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ లో యూనిటీ లేదని తరుచు గొడవేలేలని అన్నారు. .బర్కత్ ఇచ్చే చెయ్యి దుబ్బాకకు కావాలని కొత్త ప్రభాకర్ రెడ్డి ని భారీ మెజారిటీ తో గెలిపించుకుని దుబ్బాక గడ్డ మీద గులాబీ జెండా ఎగురావేస్తామన్నారు. దుబ్బాక బిఅర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి మద్దతుగా దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని 16వార్డ్ లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

## పెన్సిల్‌పై వరల్డ్ కప్



**ఓదెల /పెద్దపల్లి నవంబర్ 18(అక్షరం న్యూస్):** ఓదెల మండలంలోని కనపర్తి గ్రామానికి చెందిన జర్నలిస్ట్ మహమ్మద్ షబ్బీర్ పెన్సిల్ పై వరల్డ్ కప్ నీ చెక్కాడు. క్రికెట్ అభిమానులే కాదు సూక్ష్మ కళాకారులను కూడా కదిలించింది ఈ 2023 క్రికెట్ వరల్డ్ కప్. వరుస విజయాలతో మంచి ఊపు మీదున్న ఇండియా క్రికెట్ జట్టు ఫైనల్లో దూసుకెళ్లిన సంగతి అందరికీ తెలిసిందే. సూక్ష్మ కళాకారుడు గతంలో క్రికెట్ వరల్డ్ కప్ ని క్యారెట్ పై చెక్కగా ప్రస్తుతం పెన్సిల్ పై, సుద్ధముక్క చాక్ పీస్ పై క్రికెట్ వరల్డ్ కప్ చెక్కి అబ్బురపరిచాడు. ఈనెల 19న జరగబోయే వరల్డ్ కప్ ఫైనల్ లో ఇండియా విజయం సాధించి వరల్డ్ కప్ గెలుపొందాలని ఈ సందర్భంగా తెలియజేశాడు.

## కాంగ్రెస్ అధికారంలోకి రాబోతుంది

**-సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కేకే మహేందర్ రెడ్డి**



**రాజన్న సిరిసిల్ల జిల్లా /ఎల్లారెడ్డిపేట/ అక్షరం న్యూస్/ నవంబర్: 18** నవంబర్ 30న జరిగే శాసనసభ ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ శాసనసభ అభ్యర్థి కేకే మహేందర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. శనివారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేకే సమక్షంలో మండలానికి చెందిన 80 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కండువాలు వేసి పార్టీలోకి కేకే ఆహ్వానించారు. నారాయణపూర్ మున్నూరు కాపు సంఘం గ్రామ అధ్యక్షులు నల్ల పరుశురాములు, వార్డు సభ్యులు శివరాత్రి ఎల్లయ్య తో పాటు 30 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎల్లారెడ్డిపేట ఒడ్డెర సంఘం మండల అధ్యక్షులు శివరాత్రి లక్ష్మణ్ తో పాటు 50 మందికి పార్టీ కండువాలు వేసి కేకే ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అధికార పార్టీకి ప్రజా వ్యతిరేకత వ్యక్తమవుతోందన్నారు. శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని కేకే మహేందర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. పార్టీలో చేరిన యువకులు కేకే మహేందర్ రెడ్డి అభ్యర్థిత్వానికి మద్దతు తెలియజేస్తూ సిరిసిల్ల శాసనసభ్యుడిగా గెలిపించుకుంటామని సంఘీభావం ప్రకటించారు. కాగా మండలంలోని పదిర కు చెందిన ప్రముఖ భవన నిర్మాణ రంగానికి చెందిన బిల్డర్ కుంబాల సుధాకర్ రెడ్డి టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి సమక్షంలో హైదరాబాద్ లో జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు.కేకే మహేందర్ రెడ్డి కి పూర్తి మద్దతు తెలియజేస్తూ సిరిసిల్ల ప్రాంతానికి తమ సేవలు అందిస్తామని తెలియజేశారు. కార్యక్రమం లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య, మండల శాఖ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్, నాయకులు, ఉన్నారు.

# అభివృద్ధి సంక్షేమమే ముఖ్యమంత్రి కేసీఆర్ ధ్యేయం..

**- కొణిజర్ల మండలంలో ఎన్నికల ప్రచారం పాల్గొన్న ఎంపీ నామ నాగేశ్వరావు ,ఎమ్మెల్యే రాములు నాయక్..**



**ఖమ్మం/ వైరా నవంబర్ 18 (అక్షరంన్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం ముఖ్యమంత్రి కేసీఆర్ ధ్యేయం అని వైరా నియోజకవర్గ బీఆర్ యస్ పార్టీ అభ్యర్థి బాణోత్ మదన్ లాల్ అన్నారు .శనివారం కొణిజర్ల మండలంలో ఉప్పలచేలక ,విక్రమ్ నగర్, గద్దలగూడెం, అంజనాపురం, గొబ్బుగుర్తి ,రాంపురం, సింగరాయపాలెం, రామచంద్రపురం, గ్రామాలలో ఎన్నికల ప్రచారం కొనసాగింది. ఉప్పల చేలక విక్రమ్ నగర్ లో జరిగిన ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే రాములు నాయక్ పాల్గొన్నారు .అంజనాపురం వద్ద జరిగిన ఎన్నికల ప్రచారంలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామా నాగేశ్వర పాల్గొన్నారు. ఈ సందర్భంగా నామా నాగేశ్వరావు మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందుతున్నాయని కేసీఆర్ ఆశీర్వాదంతో వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బాణోత్ మదన్ లాల్ ను గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఎమ్మెల్యే రాములు నాయక్ మాట్లాడుతూ బీఆర్ఎస్ అభ్యర్థి మదన్ లాల్ ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారని ప్రతి గ్రామంలో ప్రజలు మదన్ లాల్ కు బ్రమ్మరాదం పడుతున్నారని కేసీఆర్ ప్రభుత్వం కావాలని ప్రజల మరలా కోరుకుంటున్నారని ,మదన్ లాల్ భారీ మెజార్టీతో గెలవడం ఖాయం అని అన్నారు .అనంతరం పలు గ్రామాల్లో జరిగిన ప్రచారం లో వైరా నియోజకవర్గ అభ్యర్థి బాణోత్ మదన్ లాల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అభివృద్ధిలో ఎంతో మార్పు వచ్చిందని వ్యవసాయ రంగానికి ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్దపెటేసి అన్నదాతలకు అండగా నిలిచారన్నారు. వ్యవసాయ రంగ అభివృద్ధి కోసం ఉచిత కరెంటు ప్రాజెక్టుల నిర్మాణం రైతుబంధు, రైతు బీమా ప్రవేశ పెట్టడం జరిగిందని తెలిపారు .అదేవిధంగా కులవృత్తులు ఆర్థికంగా నిలబడాలని దళిత బంధు, బీసీ బందు ,గొర్రెల పంపిణీ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు, ప్రతి గ్రామంలో ప్రతి ఒక్కరు ఆర్థికంగా నిలదుకోవడమే ధ్యేయంగా ముఖ్యమంత్రి కేసీఆర్ పాలన కొనసాగుతుందని వైరా నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వామ్యం అయ్యేందుకు నన్ను వైరా నియోజకవర్గ బిఆర్ యస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నా కారు గుర్తుపై ఓటు వేసిసు గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ రోడ్ షోలను విజయవంతం చేయండి..

**ఖమ్మం/ తల్లాడ నవంబర్ 18 (అక్షరంన్యూస్):**

తెలంగాణ రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధిలో మంత్రి కే.టీ.రామారావు పాత్ర ప్రశంసనీయం..ఎంపీ రవిచంద్ర

కేటీఆర్ కృషి వల్లే తెలంగాణకు 4లక్షల కోట్ల పెట్టుబడులు తరలివచ్చాయి..ఎంపీ రవిచంద్ర

కేటీఆర్ ముందు చూపు వల్లే ఐటీ ఉత్పత్తులు రూ 57,000కోట్ల నుంచి రూ1,83,000కోట్లకు పెరిగాయి...ఎంపీ రవిచంద్రతెలంగాణ తలసరి ఆదాయం రూ 1,24,000 నుంచి రూ 3,17,000లకు పెరగడంలో కేటీఆర్ కృషి ఉంది..ఎంపీ రవిచంద్ర

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పర్యటనకు ఆదివారం (నేడు 19వ తేదీ)విచ్చేస్తున్న కేటీఆర్ కు హృదయపూర్వక స్వాగతం, సుస్వాగతం...ఎంపీ రవిచంద్ర

భద్రాచలం, ఇల్లందు, కొత్తగూడెం, అశ్వారావుపేట కేటీఆర్ జరిపే రోడ్డుషోలకు పెద్ద సంఖ్యలో హాజరై బీఆర్ఎస్ కు సంపూర్ణ మద్దతివ్వండి.. ఎంపీ రవిచంద్ర




తెలంగాణ రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధిలో మంత్రి కే.టీ.రామారావు పాత్ర ప్రశంసనీయమని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర కొనియాడారు. ఆయన ప్రతిభాపాటవాల వల్ల 4లక్షల కోట్ల విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు తెలంగాణకు తరలివచ్చాయని, కొత్తగా 25,000 పరిశ్రమల స్థాపన జరిగిందని వివరించారు. మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈనెల 19వ తేదీన (రేపు ఆదివారం) భద్రాద్రి కొత్తగూడెం పర్యటన నేపథ్యంలో ఎంపీ రవిచంద్ర ఒక ప్రకటన విడుదల చేశారు.భద్రాచలం, ఇల్లందు, కొత్తగూడెం, అశ్వారావుపేట రోడ్డుషోలలో కేటీఆర్ ప్రసంగిస్తారని ఎంపీ రవిచంద్ర తెలిపారు.

రాష్ట్ర తలసరి ఆదాయం రూ 1,24,000 నుంచి 3,17,000 పెరగడంలో కేటీఆర్ కృషి ఎంతగానో ఉందని ఆయన పేర్కొన్నారు.ఐటీ ఉత్పత్తుల ఎగుమతులు రూ 57,000 కోట్ల నుంచి రూ 1,83,000 కోట్లకు చేరుకున్నాయని ఎంపీ వద్దిరాజు తెలిపారు.ఐటీ రంగంలో 2014లో 3,24,000 ఉద్యోగులు ఉండగా, ఇప్పుడు 9,10,000 ఉద్యోగులు పనిచేస్తున్నారని ఎంపీ రవిచంద్ర వివరించారు. ఇల్లందు, కొత్తగూడెం నియోజకవర్గాల ఎన్నికల ఇంఛార్జిగా ఉన్న ఎంపీ రవిచంద్ర తన ప్రకటనలో కేటీఆర్ పర్యటనను స్వాగతించారు,హృదయపూర్వక స్వాగతం, సుస్వాగతం తెలిపారు.ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 3:30వరకు సాగే ఈ రోడ్డుషోలకు గులాబీ శ్రేణులు, అభిమానులు, శ్రేయోభిలాషులు,అన్ని వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాల్సిందిగా ఎంపీ వద్దిరాజు విజ్ఞప్తి చేశారు.

# దాసరి హ్యాట్రిక్ గెలుపు కాయం: యూత్ అధ్యక్షుడు శ్రీకాంత్ గౌడ్

**ఓదెల/ పెద్దపల్లి నవంబర్ 18 (అక్షరం న్యూస్ ):** శనివారం ఓదెల మండల కేంద్రంలో యువత గ్రామ శాఖ అధ్యక్షులు మరియు ముఖ్య నాయకుల తో యువత మండల అధ్యక్షుడు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలు యువత అందరూ గడప గడపకు తీసుకెళ్లి ఇంటి ఇంటి ప్రచారం చేపట్టాలని కోరారు.తెలంగాణ రాష్ట్రం వచ్చాక ముఖ్యమంత్రి కేసీఆర్ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి నేతృత్వంలో పెద్దపల్లి నియోజకవర్గము అభివృద్ధి లో దూసుకెళ్తుందని,గ్రామాలలో మౌళిక వసతులు మెరుగుపడ్డాయన్నారు.ముఖ్యమంత్రి కేసీఆర్ నిండు అసెంబ్లీ లో హరిత హారం కార్యక్రమంలో దాసరి మనోహర్ రెడ్డి ఎమ్మెల్యే ఇంటి ఇంటి కి 5పండ్ల మొక్కలు పంపిణీ చెప్పటినందుకు గాను పెద్దపల్లి నియోజకవర్గనికి హరిత మిత్ర అవార్డ్ ప్రకటించి 10 కోట్ల రూపాయలు ప్రకటించి అసెంబ్లీలో మంత్రులు, ఎమ్మెల్యేల చే చప్పట్లు కొట్టించి అభినందించారని అన్నారు.పెద్దపల్లి ప్రజలు,యువత దాసరి మనోహర్ రెడ్డి గారిని హ్యాట్రిక్ ఎమ్మెల్యే గెలిపించాలని కోరారు .ఈ కార్యక్రమంలో గట్టు మహేష్,మ్యాకల శివకుమార్,అరెల్లి కుమార్,మద్దూరి కుమార్,అంబాల కళ్యాణ్,అంజన్ రెడ్డి, శ్యామ్, కందుల మల్లేష్, రాజ్ కుమార్,బొమ్మక నరేష్,పూసల సుమన్,దొడ్డిపల్లి కుమార్,ఓదెల బాలకృష్ణ,మెడుదుల రమేష్,జక్కుల రాకేష్, కుమార్,కర్నాకర్, గణేష్,శ్రావణ్,తదితరులు పాల్గొన్నారు.



# హుస్నాబాద్ ప్రజల కన్నీరు... కేసీఆర్ వ్యవసాయ క్షేత్రానికి సాగునీరు





**- పదేళ్లలో ఎమ్మెల్యే సతీష్ అసెంబ్లీ లో ఎన్ని సార్లు మాట్లాడాడు...**

**- ఏక కాలంలో ఋణ మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదే**

**కోహెడ/సిద్దిపేట,నవంబర్ 18(అక్షరం న్యూస్) :** హుస్నాబాద్ ప్రజల కన్నీరు కేసీఆర్ వ్యవసాయ క్షేత్రంలో సాగునీరు అవుతుందని మాజీ పార్లమెంట్ సభ్యులు హుస్నాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. ఎన్నికల ప్రచార కార్యక్రమం లో భాగంగా పొన్నం శనివారం కోహెడ మండలం లోని శనిగరం, గుండా రెడ్డి పల్లి, తంగెళ్ళ పల్లి, కూరెళ్ళ, కొండేటి పల్లి గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా పొన్నం మాట్లాడుతూ తనను హుస్నాబాద్ ఎమ్మెల్యేగా గెలిపిస్తే హుస్నాబాద్ ప్రజల సమస్యలను అసెంబ్లీలో వినిపిస్తానని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే సతీష్ కుమార్ పదేళ్ల పాలనలో శాసనసభలో ఎన్నిసార్లు మాట్లాడాడు అని, ఎంపీగా పార్లమెంట్లో తన గలం విప్పి నియోజకవర్గంలో ఎంత అభివృద్ధి చేశానో చూపెడతానని పొన్నమన్నారు. హుస్నాబాద్ నియోజక వర్గ ప్రజల కన్నీరు... కేసీఆర్ నియోజక వర్గానికి సాగునీరు అని, ఏక కాలంలో ఋణ మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేననీ హుస్నాబాద్ నియోజకవర్గం అంటే సెంటిమెంట్ గా భావించే కేసీఆర్, డెవలప్ మెంట్ విషయం లో మాత్రం పక్క నియోజకవర్గాలకు చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో లక్ష రూపాయల ఋణ మాఫీ చేసిందని, ఫి రీయింబర్స్ మెంట్ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ నే ననీ, ఉద్యోగ అవకాశాలు సైతం కాంగ్రెస్ పార్టీ హయాం లో ఇచ్చామని, రేషన్ కార్డు పై 9 రకాల సరుకులు ఇచ్చామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట మీద కట్టుబడి ఉంటుందని పొన్నం అన్నారు. ఈ కార్యక్రమంలో పొన్నం తో పాటుగా సీపీఐ సిద్ధిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్, ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు బస్వ రాజు శంకర్, మండల పార్టీ అధ్యక్షులు మంద ధర్మయ్య, సీపీఐ మండల కార్యదర్శి ముంజ గోపి, వరికొలు ఎంపిటిసి జయరాజు, మాజీ సర్పంచ్ లు శెట్టి సుధాకర్, దొమ్మాట జగన్ రెడ్డి, గౌరిట్యాల లక్ష్మణ్, భీం రెడ్డి మల్లా రెడ్డి, వకులా భరణం భాను ప్రకాష్, నారాయణ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి వేల్పుల వెంకట స్వామి,ఎస్సీ సెల్ అధ్యక్షులు చింత కింది శంకర్, మైనార్టీ సెల్ మహమ్మద్ అంకూస్, కిసాన్ సెల్ అధ్యక్షులు భీం రెడ్డి తిరుపతి రెడ్డి, బందెల బాల కిషన్, గ్రామ శాఖల అధ్యక్షులు ఎండి నసిర్, జాప రాజిరెడ్డి, బోయినీ స్వామి, బండారి రవీందర్, బోయినీ సంపత్, బండారి శ్రీశైలం, పలు గ్రామ శాఖల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# రఘునాధపాలెంకి నువ్వు బొడ్డు కోసి పేరు పెట్టినవా..?

**- ఖమ్మం బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్**



**ఖమ్మం/తల్లాడ నవంబర్ 18 (అక్షరంన్యూస్):** రఘునాధపాలెం మండలానికి కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు బొడ్డు కోసి పేరు పెట్టినట్టు చెప్తున్నాడని అసలు నువు మండలానికి చేసింది ఏమి లేదని ఖమ్మం బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ ధ్వజమెత్తారు. రఘునాదపాలెం మండలం చిమ్మపుడి గ్రామంలో నిర్వహించిన రోడ్ షో లో పాల్గొని మాట్లాడారు.. రఘునాధపాలెం మండలానికి నువ్వు చేసింది ఎంటి..? అప్పుడు ఎలా ఉండే మండలం ఈ రోజు ఎలా ఉంది. కొత్త రెవెన్యూ, కొత్త గ్రామాల ఎర్పాటు చేసి గెజిట్ తెచ్చింది నేను. 17 గ్రామాలను 37 గ్రామాలను చేసింది నేను.. అది మండలం లోని అన్ని గ్రామాల ప్రజలకు తెలుసు. గ్రామాల ప్రజలు అడిగిన ప్రతి పని చేసుకున్నాం.. ఒకప్పుడు గ్రామానికి రూ.10 లక్షలు వస్తే పండగ చేసుకునే వారు. కానీ నేను వచ్చాక నిధులు లక్షల నుండి కోట్లలోకి చేరాయి. ఖమ్మం అభ్యర్థి కి ఒకటే సూటి ప్రశ్న.. నువు

%=ఢదీ% మినిస్టర్ గా ఉన్నపుడు చిమ్మపుడి రోడ్డు డబుల్ రోడ్డు అయిందా నేను మంత్రి అయిన తరువాత అయిందా చెప్పాలి.. నేను చేసిన.. నువ్వు ఉన్నపుడు ఎందుకు కాలేదు.. ఈ ఒక్క రోడ్డే వెయ్యలేదు. మండలం ఎలా అభివృద్ధి చేసావు.. చిమ్మపుడి మెయిన్ రోడ్డు వెడల్పు చేయాలి అన్న సమస్య ను నువ్వు వినటానికే అరు నెలలు పట్టింది అని ప్రజలే చెప్తున్నారు. ప్రజలారా స్థానిక అభ్యర్థిని గెలిపించండి..

నేను ఇక్కడే ఉంటా.. ఇక్కడే పని చేస్తా..

కాంగ్రెస్ అభ్యర్థి గెలిస్తే ఇక్కడ ఉండేది లేదు.. అయితే గండుగులపల్లి, లేదా సత్తుపల్లి పోతాడు ఆలోచన చేయండి. నాతో పని చేసే వారు ఉన్నత స్థానంలో నిలబెట్టిన.. అనేక పదవులు ఇచ్చిన. మీ పక్కన ఉన్నాడు ఒక్కడికైన పదవులు ఇచ్చినవా.. ఎప్పుడూ తొక్కిపట్టి రాజకీయ హత్యలకు కా అయ్యావు.. నీకు మంత్రి పదవి ఇచ్చిన నీ రాజకీయ గురువు ఎన్టీఆర్ గారిపై చెప్పులు వేయించిన ఘనత నీదే.. ఆయనకు వెన్నుపోటు పొడిచి చంద్రబాబు వద్ద చేరవు.. అక్కడా వెన్నుపోటు పొడిచినవు.. తర్వాత నాపై నువు ఓడిపోయి ఇంట్లో ములకి కూర్చుంటే పాత స్నేహం రీత్యా నీకు కేసీఅర్ గారు మంత్రి పదవి ఇస్తే నువ్వేం చేసావు.. కేసీఅర్ కి కూడా వెన్నుపోటు పొడిచి ఇప్పుడు కాంగ్రెస్ లోకి పాయినవ్.. ఇదేనా నీ రాజకీయ నీతి.. కేవలం అధికార దాహం తో మాత్రమే పార్టీలు మారినట్లు ప్రజలు స్పష్టంగా గమనించారు. రైతులకు కేసీఅర్ ఉచిత విద్యుత్ ఇవ్వడం వల్లే నేడు వ్యవసాయం పండగగా మారింది.. 10%న్రూ% మోటార్ లు పెట్టమని రిటెంత రెడ్డి చెప్తాడు.. అసలు రైతులు 10%న్రూ% మోటార్ లు వడతారా.. అంత ఆర్థిక స్థోమత ఉంటదా. ఆ మాత్రం తెలియని వాడు పిసిసి అధ్యక్షుడు.. రైతులు, వ్యవసాయం గురించి సరిగ్గా తెలియని వాడు పిసిసి.. సిగ్గు పడండి కాంగ్రెస్ వాళ్ళు. తుమ్మల చెప్తుందు.. గెలవంగానే ఖమ్మం కు రింగ్ రోడ్ తెస్తా అంటున్నాడు.. ఇన్ని రోజులు 40 ఏళ్ల రాజకీయ చరిత్రలో ఎం చేసినవ్. అయ్యే మాటలు చెప్పవయ్యా.. ఎందుకు ప్రజలకు ఆశలు కల్పించి మోసం చేస్తావు. వచ్చేది మన ప్రభుత్వమే.. వచ్చేది కేసీఅర్.. మళ్ళీ మన ప్రభుత్వం వస్టే పేదలకు సన్న బియ్యం, రైతు భీమా లాగా కేసీఅర్ భీమా, రూ.400 కే గ్యాస్ బండ, రైతు బందు, రైతు భీమా అన్ని యధా విధంగా కొనసాగుతాయి. కేసీఆర్ రే మనకు శ్రీరామ రక్షా. బీఆర్ఎస్ పార్టీ నే మనకు అండా దండా.. బ్యాలెట్ లో మొదటి

ఈవీఎం మెషీన్ మీద మొదటి గుర్తు మనదే.

కారు గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని కోరుతున్నారు.

## మూడవసారి బిఆర్ఎస్‌దే విజయం

**- బిఆర్ఎస్ హయాంలోనే అభివృద్ధి**

**- నాఫ్స్ కబ్ ఛైర్మన్ కొండూరి రవీందర్రావు**



**రాజన్న సిరిసిల్ల/ గంభీరావుపేట/నవంబర్ 18 (అక్షరం న్యూస్):** గంభీరావు పేట మండల పరిధిలోని ముచ్చర్ల,కొత్తపల్లి గ్రామాలలో కేటీఆర్ కి మద్దతుగా గడపగడపకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్బంగా నాఫ్స్ కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ సారధ్యంలో అభివృద్దే ధ్యేయం గా అన్ని రంగాల వారికీ మౌలిక సదుపాయాలు కల్పించారని తెలిపారు. రైతు భీమా,రైతు బంధు,రైతులకు 24 గంటల ఉచిత కరెంట్,రైతులకు సొసైటీల ద్వారా సబ్సీడీలు, తక్కువ ధరలకే ఎరువులు అందిస్తూ రైతులకు మేలు చేస్తున్న ఏకైక ప్రభుత్వమే బీ ఆర్ ఎస్ ప్రభుత్వం అనీ గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం దేశానికే అన్నంపెట్టే అన్నపూర్ణ రాష్ట్రంగా తీర్చిదిద్దినా ఘనత సీఎం కేసీఆర్ కే దక్కుతుందన్నారు. మంత్రి కేటీఆర్ చేసిన అభివృద్ధినీ స్వాగతిస్తూ తిరిగి వారిని ఆశీర్వదించి మూడవసారి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావాలని ఓటర్లకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రజిత,ఎంపీటీసీ వంగ స్వప్న, మండల అధ్యక్షుడు పాప గారి వెంకటస్వామి గౌడ్,గ్రామ శాఖ అధ్యక్షులు కోలరాజు,సెస్ డైరెక్టర్ గౌరనేని నారాయణరావు,బీఆర్ఎస్ నేతలు లక్ష్మణ్,సురేందర్ రెడ్డి,చెవుల మల్లేశం,దయాకర్ రావు,ముచ్చర్ల బిఆర్ఎస్ సీనియర్ నాయకులు,అధిక సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు

## చేనేత రంగాన్ని బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్వీర్యం చేసింది

**- రాష్ట్ర చేనేత ఐక్యవేదిక సంఘం అధ్యక్షుడు రాపోలు వీర మోహన్**




**రాజన్న సిరిసిల్ల/ స్టాపర్/ నవంబర్ -18 (అక్షరం న్యూస్):** చేనేత రంగాన్ని నిర్వీర్యం చేసింది బిఆర్ ఎస్ ప్రభుత్వమేనని పద్మశాలి రాష్ట్ర చేనేత ఐక్యవేదిక సంఘం అధ్యక్షులు రాపోలు వీర మోహన్ అన్నారు. శనివారం సిరిసిల్లా ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సిరిసిల్లా సమాజం ఓ మార్పు దిశగా ఈ ఎన్నికల్లో తన వాణి వినిపిస్తుందని ఆకాంక్షాంచారు. కొంతమంది భయభ్రాంతులకు గురైనప్పటికి వారి మనస్సులో స్పష్టమైన అవగాహన ఉందని తెలిపారు. సురేష్ కు అన్ని వర్గాల వారు అనుకూలంగా ఉండటం కనిపిస్తుందన్నారు. చేనేత రంగాన్ని నిర్లక్ష్యం చేసి, నిర్వీర్యం చేసింది ఈ ప్రభుత్వమేనన్నారు. పద్మశాలి వర్గాన్ని కేవలం వారిని ఓటు బ్యాంక్ కోసమే వాడుకుంటున్నారని తెలిపారు. టెస్కో ను పూర్తి గా రద్దు చేసింది ఈ ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు. చేనేత సహకార సంఘాలను పుర్తిగా రద్దు చేసి, కేంద్ర సహకార బ్యాంక్ లలో చేనేత సంఘాలకు సభ్యత్వం లేకుండా చేసి,రుణాలు రాకుండా చేశారని దుయ్యబట్టారు. చేనేత రంగం పట్ల, పద్మశాలీల పట్ల ప్రభుత్వానికి ప్రేమ ఉంటె సిరిసిల్ల సీటు పద్మశాలిలకు ఇచ్చేది ఉండేదని అభిప్రాయపడ్డారు. పద్మశాలి నాయకునికి సిటు కేటాయించి వారిని గెలిపించాల్సిన బాధ్యత లేదా ప్రభుత్వానికి లేదా? అని ప్రశ్నించారు. సిరిసిల్ల సమాజం మార్పు దిశగా అడుగులు వేయాలని, సిరిసిల్ల ప్రజలందరు స్థానికుడు, యువకుడైన పత్తిపాక సురేష్ ఓటు వేసి గెలిపించాలని కోరారు. పత్తిపాక సురేష్ కు మద్దతు తెలిపిన వారిలో పద్మశాలి రాష్ట్ర చేనేత ఐక్యవేదిక సంఘం ,వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిపల్లి సదానందం, కార్యనిర్వహక అధ్యక్షులు చిందం అంకారపు సునిత,జడల చిరంజీవి,కుడికాల భాస్కర్ ,బింగి రాణి,దూడం అంజలి,దాసరి జయగౌరి, చెన్నూరు సునిత,అనుముల కళావతి ఉన్నారు.